మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
బుధవారం - 26 - మార్చి - 2025 : పేజీలు 12

## ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమం అంటే ఏంటో చూపిస్తున్నాం..



- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
- 9నెలల్లో 128 మందికి కోటి 52లక్షల 72వేలు సాయం
- తాజాగా 21మందికి రు.25లక్షల చెక్కుల పంపిణీ

**అనంతపురం మార్చి 25 మనంన్యూస్ ప్రతినిధి :** ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం.. ఈ 9నెలల్లో ప్రజా సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీతఅన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పలువురికి ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మంగళవారం

మిగతా 2లో

## జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం దిశా నిర్దేశం

- పాల్గొన్న అనంత మంత్రులు, ఉన్నత అధికారులు




**అనంతపురం మార్చి 25 మనంన్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరుగుతున్న 3వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డిజిపి హరీశ్ కుమార్ గుప్తా, వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు. సమావేశంలోఅనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ లు పాల్గొన్నారు. వారందరికీ సీఎం చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు.



# అక్రమ రిజిస్ట్రేషన్లుకు చెన్నేకొత్తపల్లి కేంద్ర బిందువు

✦ డబ్బే ప్రధానంగా పనిచేస్తున్న సికేపల్లి సబ్ రిజిస్టర్ ✦ ఎవరేమి చేసిన తగ్గేదెలా సబ్ రిజిస్టర్ శ్రీరామ్ నాయక్





స్థానిక చెన్నేకొత్తపల్లి మండల కేంద్రం నందు గల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డబ్బులకు కక్కుర్తి పడి ఎనీ వేర్ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే కొన్ని రోజులుగా పలు పత్రికల్లో వెలువడిన కథనాల మేరకు గత కొన్ని రోజుల క్రితం పోతులనాగేపల్లి గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 26-1 లో గల 10 సెంట్ల భూమిని ఎనీ వేర్ తో ఎక్కడైనా రిజిస్ట్రేషన్ చేసుకోను పద్ధతిలో అనంతపురం నగర సబ్ రిజిస్టర్ ఆఫీసులో డాక్యుమెంట్ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయబడింది. ఆ రిజిస్ట్రేషన్‌ను సంబంధిత చెన్నేకొత్తపల్లి సబ్ రిజిస్టర్ అప్రూవ్ చేయడం జరిగింది.

**చెన్నేకొత్తపల్లి ,మార్చి 25 మనంన్యూస్ :** ఈ తతంగం వెనుక ఇద్దరు సబ్ రిజిస్టర్ల మధ్య లక్షల రూపాయలు చేతులు మారినట్లు తెలుస్తోంది. ఈ తతంగం వెలుగులోకి రావడంతో కంగుతిన్న అనంతపురం, చెన్నేకొత్తల్లి సబ్ రిజిస్టర్లు తప్పును సరిదిద్దుకోనేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయంపై సబ్ రిజిస్టర్ శ్రీరామ్ నాయక్ ను వివరణ కోరగా నేను అప్రూవల్ చేయలేదు రిజెక్ట్ చేశానని. నేను ఏ తప్పూ

మిగతా 2లో

## తల్లికి వందనం కంటే... నాన్నకి ఇందనం ముందే వచ్చేసింది...!



- గల్లీకో బెల్టు దుకాణం
- ఈ సారి నాన్న కన్నా అమ్మే వెనుకబడి ఉంది...!?
- ఎమ్మార్పీ ధర కంటే అదనంగా బాదుడు
- అధిక ధరలతో మద్యం ప్రియుల జేబులు ఖాళీ
- జాడ లేని అధికారుల తనిఖీలు
- మామూలు మత్తులో అధికారులు ఉన్నట్టు ఆరోపణలు
- గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు
- మండలంలో భారీ కల్తీ కల్లు... గల్లీ గల్లీలో ఏరులై పారుతున్న మద్యం
- మద్యం ప్రియుల ఆరోగ్యాలను కాపాడాలని ప్రజానీకం కోరుతోంది

**బొమ్మనహల్ మార్చి 25 మనం న్యూస్ :** మండలంలో ఊరు వాడ గల్లీ కో బెల్టు...మద్యం ఏరులై పారుతోంది. అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా గల్లీ కో బెల్ట్ షాపు ఏర్పాటు చేసి అందిన కాడికి దండుకుంటోంది. మండలంలోని అన్ని గ్రామాలలో నివాస గృహాలు, చిన్నచిన్న కిరాణా షాపుల్లో, బహిరంగ ప్రదేశాల లో ఇలా రకరకాలుగా మద్యం విక్రయాలు కావలసినంత మద్యం దొరుకుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని సరైన పద్ధతి ప్రకారం లాటరీ పద్ధతిలో అనుమతులు పొందిన వారు మాత్రమే ప్రజలకు ఇబ్బంది లేని చోట ఏర్పాటు చేసుకుని మద్యం విక్రయించాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి లైసెన్సులు పొందిన వైన్ షాప్ యజమానులు వారి స్వలాభాల కోసం మూడు పూలు ఆరు కాయలుగా వ్యాపారం కొనసాగిస్తూ జేబులు నింపుకునేందుకు గల్లీకో బెల్టు ఏర్పాటుచేసిన వారికి సరఫరా చేస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో మద్యం వ్యాపారం బెల్ట్ షాపుల ద్వారా ఇష్ట రాజ్యాంగ కొనసాగుతోంది. కిరాణా షాపుల్లోని నిత్యవసర సరుకుల మాదిరిగా మద్యం అమ్మకాలను సాగిస్తున్నారు. ఈ విషయం పోలీస్, ఎక్సైజ్ అధికారులకు తెలిసిన చూసి చూడనట్టు పట్టినట్టు ఉండడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నామమాత్రంగా దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. మద్యం షాపుల్లో

మిగతా 2లో



# చేనేతలకు 365 రోజుల పనే లక్ష్యం

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం
- త్వరలో మరిన్ని చేనేత ఎగ్జిబిషన్లు
- ఎగ్జిబిషన్ల ఏర్పాటుతో చేనేత వస్త్రాలు పెరిగాయి
- మంత్రి సవితకు నేతన్నల ధన్యవాదాలు
- ఎగ్జిబిషన్ల నిర్వహణతో రోజూ మాకు పని దొరుకుతోందని వెల్లడి

**పెనుకొండ మార్చి 25 మనంన్యూస్ :** నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. నగరంలోని ఓ కల్యాణమండపంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాళ్లను

మిగతా 2లో



# అక్రమ రిజిస్ట్రేషన్లుకు చెన్నేకొత్తపల్లి కేంద్ర బిందువు

మొదటిపేజీ తరువాయి...

చేయలేదని సమర్ధించుకున్నారు. రిజిస్ట్రార్ అప్రూవ్ చేయకపోతే ఎనీ వేర్ కింద రిజిస్ట్రేషన్ అయ్యే అవకాశమే లేదు, కానీ ప్రస్తుతం అవి రిజిస్ట్రేషన్ అయినట్టు ఈసీలు సైతం చూపుతున్నాయి. డాక్యుమెంట్ నెంబర్ 2960,2961,2962/2025 .దీనిపైన ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉండగా. చెన్నేకొత్తపల్లి సబ్ రిజిస్టర్ పరిధిలో రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో 44వ జాతీయ రహదారి ఉండడంతో భూములకు విపరీతమైన రేట్లు ఉండడం. డబ్బు కోసం కక్కుర్తి పడి అక్రమ రిజిస్ట్రేషన్లకు, కోర్టు పెండింగ్లో ఉన్న భూములను ప్లాట్లుగా మార్చి సెంట్ల రూపంలో అక్రమ రిజిస్ట్రేషన్లను యదేచ్ఛగా చేస్తున్న ,చెన్నేకొత్తపల్లి సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అయితే ఇప్పటికే పలు పత్రికల్లో వచ్చిన వార్తలను గమనించినప్పటికీ, ఉన్నతాధికారులు విచారించి అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోకపోగా అక్రమ అధికారులకు ఉన్నతాధికారులు వంత పాడుతున్నారు.

# తల్లికి వందనం కంటే... నాన్నకి ఇందనం ముందే వచ్చేసింది...!

ఎమ్మార్పి ధర కు అమ్ముతున్నప్పటికీ బెల్టు షాపుల్లో మాత్రం 10 నుంచి 20 శాతం పెంచి విక్రయాలు జరుపుతున్నారని సమాచారం. ఇదిలా ఉంటే గతంలో బొమ్మనహల్ మండలంలోని నేమ్మకల్లు గ్రామానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభను ఉద్దేశించి బెల్ట్ షాపు నిర్వహిస్తే బెల్ట్ తెగుద్ది అని బహిరంగంగా చెప్పినప్పట్టికి పోలీస్, ఎక్సైజ్ అధికారులు నిఘా ఉంచి ఉక్కు పాదం మోపాల్సింది పోయి వారిచ్చిన మామూలు మత్తులో మునిగి తేలుతున్నారని విశ్వసినీ వర్గాల సమాచారం. ఇదిలా ఉంటే మండలంలో పలుచోట్ల కల్తీ కళ్ళ జోరుగా సాగుతోంది. మద్యం ప్రియులు వాటికి బానిసై ఆరోగ్యాలను పక్కనపెట్టి వాటి మత్తులో పడి జేబులు కాజేసుకుంటున్నారు. ఇలా అయితే మద్యం ప్రియులు వారి సంపాదనను మద్యం కు విక్రయిస్తున్న నేపథ్యంలో వారిని నమ్ముకున్న భార్య పిల్లలు రోడ్డున పడాల్సిందే. అంటే ప్రభుత్వం నిబంధనలు అధికారులకు పట్టదా?, ప్రజల ఆరోగ్యం అంటే వీరికెందుకు అంత చులకన?. కావున ఇప్పటికైనా పోలీస్, ఎక్సైజ్ అధికారులు అక్రమంగా బెల్టు షాపుల్లో విక్రయిస్తున్న, కల్తీ కల్లు అమ్మకాలు జరుపుతున్న వారిపై క్షేత్రస్థాయిలో దాడులు నిర్వహించి ఉక్కు పాదం మోపి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని మండల ప్రజానీకం కోరుతోంది.

# ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమం అంటే ఏంటో చూపిస్తున్నాం..

ఆమె అనంతపురం క్యాంపు కార్యాలయంలో 21మందికి రు. 25లక్షల చెక్కులు అందజేశారు. ఇందులో అనంతపురము రూరల్ మండలంలో 12మందికి 20లక్షల 78వేలు, ఆత్మకూరు మండలంలో 7మందికి 2లక్షల 80వేలు, రాప్తాడు మండలంలో ఇద్దరికి లక్ష 24వేలు రూపాయలు సాయం అందింది. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీత, సీఎం చంద్ర బాబులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాప్తాడు ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తానని తాను మాటిచ్చానని... ఇచ్చిన మాట ప్రకారం ఆ మాటను నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. పేదలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరయ్యేలా చూస్తున్నామన్నారు. తమ కూటమి ప్రభుత్వం వచ్చాక 8 దశల్లో రాప్తాడు నియోజక వర్గంలో 128మందికి 1కోటి 52లక్షల 72వేలుసాయంచేసినట్టువివరించారు.ధర్మవరంనియోజకవర్గంలో 32మందికి 30లక్షల 79వేలు ఇచ్చామన్నారు. మొత్తం తన ద్వారా 160మందికి ఒక్క కోటి 83లక్షల 51వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించినట్టు ఆమె చెప్పారు. అయితే బిల్లులు పెట్టుకునే వారు అన్ని నిబంధనలు పాటించాలన్నారు. ఇందులో బిల్లులు సరిగా లేకున్నా.. కొన్ని మెడిసిన్స్ కు సీఎంఆర్ఎఫ్ డబ్బు రాదన్నారు. అన్ని అంశాలు పరిశీలిం చుకుని.. పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాము అడిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంత పెద్ద మొత్తంలో సాయం చేస్తున్నందుకు ప్రత్యేకంగాసీఎం కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు.



# చేనేతలకు 365 రోజుల పనే లక్ష్యం



మంగళవారం మంత్రి ప్రారం భించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. చేనేత వస్త్రాల అమ్మకాల కోసం రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాబోయే ఉగాది సంబరాల నేపథ్యంలో విజయ వాడలో చేనేత ఎగ్జిబిషన్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, పులగర్త, బందరు, మంగళగిరిచీరలు డ్రెస్ మెటీరియల్స్ చీరాల చీరలు డ్రెస్ మెటీరియల్స్ వెంకటగిరి,ధర్మవరం మదనపల్లి ఏమ్మిగనూరు, గద్వాల్, కంచిపురం, పోచంపల్లి శారీల స్టాళ్లతో పాటు తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూ కశ్మీర్, బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ కు చెందిన నేతన్నలు 89 స్టాళ్లు ఏర్పాటు చేశార న్నారు. ఎగ్జిబిషన్లో పాల్గొన్న నేతన్నలందరికీ ఉచితవసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు.

నేతన్నలకు ఇచ్చిన హామీలు అమలు : నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేతలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్ర బాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తున్నామన్నారు. ఆధునిక పని ముట్లను 90 శాతం సబ్సిడీ చేనేతలకు సరఫరా చేస్తున్నామన్నారు. ముడి సరకులు కూడా సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచామన్నారు. గత ఏడాది 10 క్లస్టర్లు ఏర్పాటు చేశామన్నారు. జగన్ ప్రభుత్వం తొమ్మిది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచి, చేనేతలపై అధిక భారం మోపిందని మండిపడ్డారు.

త్వరలో మరిన్ని ఎగ్జిబిషనన్లు:చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా రానున్న రోజుల్లో మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే తెలుగు సంవత్సర పండగను దృష్ట్యా ప్రజలందరూ సంప్రదాయానికి ప్రాధాన్యమిస్తూ చేనేత వస్త్రాలుధరించాలనిమంత్రి సవిత పిలుపునిచ్చారు.

రోజూ మాకు పని దొరుకుతోంది : నేతన్నల హర్షం : అంతకుముందు మంత్రి సవిత ఎగ్జిబిషన్లో



ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఏ రాష్ట్రం నుంచి వచ్చారు...ఏయే వస్త్రాలు అమ్మకాలకు పెట్టారు..? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులు మంత్రి సవితతో మాట్లాడుతూ తరుచూ ఎగ్జిబిషన్లు నిర్వహించడంపై ధన్యవాదాలు తెలిపారు. ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం వల్ల చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని, రోజూ పని దొరుకుతోందని, దీంతో తమకు ఆదాయం పెరిగిందని స్టాళ్ల నిర్వాహకులు ఆనందం వెలిబుచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తమకు మంచి రోజులు ప్రారంభమ య్యాయని నేతన్నలు ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, అబద్ధయ్య, పలువురు డైరెక్టర్లు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, జాయింట్ డైరెక్టర్ కన్నబాబు, ఆప్కో జీఎం రాజారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భార్యపై వేదింపుల కేసులో ముద్దాయికి పదేళ్లు జైలు శిక్ష

- 5 వేల జరిమానా

**పుట్టపర్తి మార్చి 25 మనం న్యూస్ :** పుట్టపర్తి మండలం వెంకటగారి పల్లికి చెందిన చాకలి గాయత్రి పై జరిగిన వేదింపులు , హత్యాయత్నం కేసులో , ముదుగుబ్బ మండలం పొదరాళ్లపల్లి చాకలి రాజశేఖర్కు10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 5 వేల రూపాయల జరిమానా విధిస్తూ అనంతపురం జిల్లా 4 వ జిల్లా (మహిళా కోర్టు) న్యాయమూర్తి శోభారాణి సోమవారం సంచలన తీర్పు చెప్పారు. కేసు పూర్వాపరాల్లోకి వెళితే, పుట్టపర్తి మండలం వెంకట గారి పల్లి గ్రామానికి చెందిన చాకలి సావిత్రి ను ముదిగుబ్బ మండలం పోదరాళ్లపల్లితండా గ్రామస్తుడైన చాకలి రాజశేఖర్తో 2016 సంవత్సరంలో పెళ్లి జరిగింది. పెళ్లి తర్వాత రాజశేఖర్ సావిత్రి ఇద్దరు ముదిగుబ్బలో కాపురం పెట్టారు.ఆరు నెలల తర్వాత రాజశేఖర్ ఫిర్యాదిపై అనుమానం పెంచుకొని ఎప్పుడు తిట్టి కొట్టి చంపుతాననిని బెదిరించి వేధించేవాడు, తర్వాత సావిత్రి అతను పెట్టే వేధింపులు భరించలేక వెంకట గారి పల్లిలో వాళ్ల పుట్టింటికి వచ్చి ఇక్కడే ఉంటుంది.అయినా కూడా ముద్దాయి నాలుగైదు సార్లు పుట్టింటికి వచ్చి ఇక్కడ కూడా తిట్టి కొట్టి చంపుతానని బెదిరించిన పోయేవాడు. ఒకసారి వచ్చి ఇక్కడ తిట్టి కొట్టి బెదిరించడంతోపాటు ఫిర్యాది మామ అయిన ఓబులేసు యొక్క ఫోన్ తీసుకొని వెళ్లిపోయాడు . తర్వాత 11-10-2017 తారీకు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో రాజశేఖర్ ఫిర్యాదికి ఫోన్ చేసి నేను అరటికాయ లోడు వేసుకొని డ్రైవింగ్ పని మీద పోతున్నాను నువ్వు వెంకట గారి పల్లి క్రాసులోకి వస్తే మీ మామ సెల్ ఫోన్ నీకు ఇస్తాను అని చెప్పడంతో ఫిర్యాది వాళ్ళ అమ్మ కు విషయం చెప్పి ఫిర్యాదుకు తోడుగా వాళ్ళ అక్క కొడుకు అయిన సాయి కృష్ణ , అతని స్నేహితుడు సాయికుమార్ ఫిర్యాదు బావ రాములను తోడు తీసుకొని సాయంత్రం 4:30 గంటల సమయంలో వెంకట గారి పల్లి క్రాస్ కు పోతూ ఉండగా అప్పటికే వంక దగ్గర కంపచెట్లలో నక్కి ఉన్న ముద్దాయి పరిగెత్తుకుంటూ వచ్చి నిన్ను చంపితే ఇప్పుడు నీకు దిక్కెవరని కత్తితో సావిత్రి ఎడమ భుజం వెనుక కుడిపక్క గొంతు కింద రెండు పోట్లు పొడిచేసరికి అంతలో ఫిర్యాది వెనకాల వస్తున్న సాయి కృష్ణ , సాయికుమార్, రాము లను చూసి పారిపోయాడు. అప్పుడే అటువైపు వస్తున్న వెంకట గారి పల్లి గ్రామ సర్పంచ్ చిన్న రామప్ప అది చూసి 108 అంబులెన్స్ కి ఫోన్ చేసి గాయపడిన సావిత్రి ని పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకొని పోయి వైద్యం చేయించారు .మరుసటి రోజు 12-10-2017వ తేదీన బాధితురాలు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసింది. ఈ కేసులో అప్పటి పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ధనుంజయ, సెక్షన్ 498-ఏ 307 ఐపిసి క్రింద ఎఫ్ఐఆర్ నంబర్ 70/2017గా నమోదు చేయగా, అప్పటి సబ్- ఇన్స్పెక్టర్ అయిన శాంతిలాల్ , సమగ్ర దర్యాప్తు జరిపి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసు ఋజువు కావడంతో ముద్దాయి చాకలి రాజశేఖర్ కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 5 వేల జరిమానా విధిస్తూ, సోమవారం అనంతపురం జిల్లా 4 వ జిల్లా (మహిళా కోర్టు) న్యాయమూర్తి శోభారాణి కింద తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరపున సుజన బలమైన వాదనలు వినిపించారు. ఈ కేసులో సమగ్రమైన దర్యాప్తు జరిపిన , ఏఎస్ఐ ధనుంజయ , అప్పటి సబ్- ఇన్స్పెక్టర్ అయిన శాంతిలాల్ ,ట్రయల్ సకాలంలో జరగటం జరగటానికి సహకరించిన పుట్టపర్తి రూరల్ ఎస్ఐ లింగన్న సాక్షులను తీసుకు రావడంలో హెడ్ కానిస్టేబుల్ లు డి శివ , మనోహర్ తదితరులు బాగా సహకరించారు. వీరందరిని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి రత్న అభినందించారు.

# భూ సేకరణ, అప్పగింత త్వరితగతిన పూర్తి చేయాలి

- భూముల రీ సర్వే సకాలంలో పూర్తి కావాలి - పెండింగ్ లేకుండా రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి - వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 25 మనంన్యూస్ :** క్షేత్రస్థాయిలో ఎలాంటి పెండింగ్ లేకుండా రెవెన్యూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళ వారం సాయంత్రం అనంతపురం నగరంలోని జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ, భూఅప్పగింత, రీసర్వే, రెవెన్యూ సర్వీసులు, పిజిఆర్ఎస్, తదితర అంశాలపై ఆర్డీవోలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ, భూఅప్పగింత, రీసర్వే, రెవెన్యూ సర్వీసులు, పిజిఆర్ఎస్, తదితర అంశాల్లో పెండింగ్ ని వెంటనే పూర్తి చేయాలన్నారు. నవోదయం 2. కార్యక్రమంలో భాగంగా బైండోవర్ కేసుల్లో ఫైన్ లు అధికంగా వేసి నాటుసారా తయారు చేయకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చేందుకు అవగాహన కల్పించాలన్నారు. రీసర్వే ప్రక్రియను గ్రామాల్లో వేగంగా చేపట్టాలని, సకాలంలో రీసర్వే పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భూ సమస్యలు లేకుండా ఎల్పిఎంలు ఇవ్వాలన్నారు. ఎన్.హెచ్ 544డిపై సమీక్ష చేస్తూ భూసేకరణ, భూమి అప్పగింత త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైల్వే పరిధిలో సమస్యలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయండి

– ఐక్య విద్యార్థి సంఘాల నేత అమర్ యాదవ్



**అనంతపురం, మార్చి 25 మనంన్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్నటు వంటి ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసి ఆ ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంత నగరంలో జేఏసీ కార్యాలయంలో పోలార్డ్ నరేష్, పార్థసారథి, సింహాద్రి లతో కలిసి విలేకరుల సమావేశంలో అమర్ యాదవ్ మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం ఏర్పాటై దాదాపు 10 నెలల కాలం కావస్తున్న ఒక్క ఉద్యోగం కూడా డబుల్ ఇంజన్ సర్కార్ ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ లో తొలి హామీగా నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, లేకుంటే ఉద్యోగం వచ్చే వరకు నెలకు 3000 రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని కూటమి ఉమ్మడి మేనిఫెస్టోలో పేర్కొందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోగా ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏది ఏమైనా రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క నిరుద్యోగికి ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చి వారి జీవితాలలో వెలుగు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు

# బాలిక విద్యను ప్రోత్సహించాలి

టిడి జనార్ధన్ ను కోరిన నల్లాని రాజేశ్వరి



**అనంతపురం, మార్చి 25 మనంన్యూస్ :** దేశ సమగ్రాభివృద్ధి కోసం బాలికావిద్యను ప్రోత్సహించాలని ప్రముఖ సామాజిక కార్యకర్త, కేంద్ర ప్రభుత్వ "రాజ్యమహిళా సమ్మాన్" అవార్డు గ్రహీత, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఛైర్ పర్సన్ నల్లాని రాజేశ్వరి కోరారు. మంగళవారం అనంతపురం నగరానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు టిడి జనార్ధన్ ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి స్వగృహంలో టిడి జనార్ధన్ ను కలిసిన నల్లాని ప్రత్యేకంగా వినతి పత్రం అందజేశారు. బాలల హక్కుల పరిరక్షణ, బాలికావిద్యకు ప్రోత్సాహం, మహిళా సాధికారత సాధన కోసం తాను నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆమె వివరించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో బాలలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ఆమె ధన్యవాదాలు తెలిపారు. మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో సమూల మార్పులు తీసుకురావడం అభినందనీయమన్నారు. అభివృద్ధి స్థిరీకరణకు ప్రభుత్వం, పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు కలిసి కృషి సాగించేలా తగిన చొరవ చూపాలని ఆమె కోరారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ సిఈఓ గుత్తా హరి సర్వోత్తమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో ముఖ్యమంత్రి నిర్వహించిన శాంతి భద్రతల సమావేశానికి హాజరైన జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్



**పుట్టపర్తి మార్చి 25 మనంన్యూస్ :** అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో శాంతి భద్రతలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు ఈ సమావేశంలో, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న, జిల్లా కలెక్టర్ చేతన్ పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూలు విభాగం వైఫల్యంతో హెచ్ఎం మురహరి మృతి

ఆర్ఈఎఫ్ జిల్లా అధ్యక్షులు ముత్యాలరాజ్



**అనంతపురం, మార్చి 25 మనంన్యూస్ :** జిల్లాఓపెన్ స్కూలు విభాగం వైఫల్యం వల్ల రాయదుర్గం చీఫ్గా విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యా యులు బోయ మురహరి మృతి చెందారని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ఈఎఫ్) జిల్లా అధ్యక్షులు ముత్యాల రాజ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పది ఓపెన్ పరీక్షలు జరుగుతున్న సమయంలో ఓపెన్ స్కూల్ మొదటి రోజు హిందీ పరీక్ష రోజున పేపర్ బండిల్స్,పరీక్షల పేపర్లను పోలీస్స్టే షన్నుండి పాఠశాలకు తీసుకొస్తుం డగా మిస్ అయ్యాయన్నారు. బలవం తంగా పరీక్ష నిర్వహించడానికి తప్పుడు మార్గాలలో బలవంతంగా తాము చేసిన తప్పును కప్పిపుచ్చు కోవడానికి ప్రశ్నా పత్రాలను వేరే పాఠశాలలోఉన్నచీఫ్నుండి అడిగా రని, జిల్లా ఓపెన్ స్కూల్ విభాగం జిల్లా అధికారి అక్రమంగా మరొక సెంటర్నుంచిహిందీపేపర్ని తెప్పి ంచి బండిల్స్ మిస్ అయిన సెంటర్లో పరీక్ష రాయిం చడం జరిగిందన్నారు. హిందీ పేపర్లు అడ్జస్ట్ చేసిన పాఠశా లలో చీఫ్ బిసి వర్గానికి మురహరి జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు విచారణకువెళ్లితే నీవే బాధ్యత వహిం చాలని బెదిరించడంతోనే మురహరి గుండెపోటుతో మృతిచెం దాడని ఆరో పించారు. ఇతని మృతికి జిల్లా ఓపెన్స్కూలువిభాగంబాధ్యత వహిం చా లని, దీనిపై సమగ్రవిచారణ జరి పించి బాధితు లపైచర్యలుతీసు కొని ప్రధానోపాధ్యా యుని కుటుంబాన్ని కాపాడాలని ఆర్ ఈఎఫ్ జిల్లా అధ్య క్షుడుముత్యాలరాజ్డిమాండ్ చేశారు.

# అంజన్న ఆలయ నిర్మాణానికి విరాళం వితరణ



**డి.హీరెహాళ్ మార్చి 25 మనంన్యూస్ :** మండల పరిధిలోని తిమ్మలాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికివిరాళం అందించాలనిరాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని విరాళం కోరగా. అడిగిన వెంటనే ఆయన స్పందించి తనవంతుగా రూ.50 వేల 101 ఆ గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో గత 20 సంవత్సరాలుగా ఎన్నో విగ్రహాలకు దేవాలయాలకు వారివంతగా సహాయ సహకారాలు అందిస్తూ ఎన్నో విధాలుగా సేవా కార్యక్రమాలు చేపడుతూ ఎంతోమందిని ఆదుకుంటూ నిత్యం ప్రజా సేవలో భాగ్య స్వామి అవుతూ ప్రజల నుండి మన్ననలు పొందుతూ, నేటికీ పేద ప్రజల హృదయాల్లో గుడి కట్టుకున్న ఏకైక నాయకుడు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అని కొనియాడారు. ఆ దేవుడు ఆంజనేయ స్వామి కృప కటాక్షాలు ఆశీర్వాదంతో మీరు మీ కుటుంబ సభ్యులు నిండు నూరేళ్ళు హాయిగా ఆనందంగా జీవించాలని, రాబోవు రోజులలో మీ కుటుంబానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందంటూ ఆశాభావాని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ బోయ వన్నూరు స్వామి, గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, కురుబ బసవరాజు, ఆనంద్ ,అప్రేష్,రాజేష్ఆంజనేయులుతిమ్మారెడ్డికేమల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



**డి. హీరెహాళ్ మార్చి 25 మనంన్యూస్ :** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మండల కేంద్రం సమీపాన కుంటి మారెమ్మ ఆలయం వద్ద విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించి బొలెరోలో తరలిస్తున్న అక్రమ బియ్యాన్ని పట్టుకున్నారు. అందులో 65 బ్యాగులు 32 క్వింటాలు బియ్యం ఉన్నట్లు గుర్తించారు. వారు తెలిపిన వివరాలు ఇలా మండలంలోని ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు అందిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని కొంతమంది అక్రమార్కులు మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారంగా మలుచుకుని అక్రమంగా తరలిస్తున్న నేపథ్యంలో రాబడిన సమాచారం మేరకు విధులలో భాగంగా దాడులు నిర్వహించి 32 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేసి, సురేష్, రఫీక్, టిప్పు సుల్తాన్, ప్రతీక్ లపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

## చలివేంద్రంను ప్రారంభించిన టిడిపి నాయకులు



**డి హిరేహాల్ మార్చి 25 మనంన్యూస్ :** మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలో గ్రామ టిడిపి నాయకులు మండల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా చలివేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ మనుగడకు ఆహారం ఎంత ముఖ్యమో నీరు కూడా అంతకుమించి చాలా ముఖ్యమైనదని అన్నారు. ముఖ్యంగా వేసవి సమయంలో పలు ప్రాంతాల నుంచి సోమలాపురం మీదుగా ప్రయాణిస్తున్న ప్రజలకు మంచినీరును అందించాలని సంకల్పంతో ప్రజలు, ప్రయా ణికుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సందర్భంగా దాహార్తిని తీర్చే భాగ్యాన్ని కల్పించినందుకు వారు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంత రెడ్డి ఎంపిటిసి మొండి మల్లికార్జున రాజశేఖర్ శంకర భీమలింగ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జర్నలిస్ట్ కాలనీలో దొంగతనం

**ధర్మవరం మార్చి 25 మనంన్యూస్ :** పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డు జర్నలిస్టు కాలనీలో దేగల రవికుమార్ యొక్క టు వీలర్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసి తీసుకొని వెళ్ళిపోయారు. ఈ సందర్భంగా అద్దం టీవీ విలేఖరి దేగల రవి మాట్లాడుతూ 2016లో హెూండా షోరూమ్ లో తానుహెూండా టూ వీలర్ ను కొనుగోలు చేయడం జరిగిందని, అప్పటినుండి నేను రాత్రిపూట ఇంటి వద్దనే మోటార్ సైకిల్ ని ఉంచేవాడినని తెలిపారు. రోజువారి మాదిరిగానే నా టూవీలర్లకు లాక్ చేసి ఇంటిలో పడుకున్నానని తెలిపారు. మంగళవారం ఉదయం ఆరు గంటల సమయంలో తాను నిద్ర లేచిబయటచూడగానా టూ వీలర్ కనపడకపోవడంతో టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు నా మోటార్ సైకిల్ ను దొంగలించుకొని పోయినారని తెలిపారు. దేగల రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని టూ టౌన్ పోలీసులు తెలిపారు.

## జాతీయ రహదారి గొట్కూరు దగ్గర రోడ్డు ప్రమాదం

బైకును ఢీ కొట్టిన కారు, అక్కడికక్కడే మృతి చెందిన బైకు వాహనదారుడు



**కూడేరు మార్చి 25 మనంన్యూస్ :** కూడేరు మండల పరిధిలోని అనంత పురం బళ్ళారి జాతీయ రహదారిగోటుకూరు గ్రామం దగ్గర అనంతపురం నుండి రాకెట్ల గ్రామానికి చెందిన మదమంచి రఘు అనంతపురం నుండి గ్రామానికిబైక్లోప్రయాణిస్తుండగా గో టుకూరు గ్రామంసమీపంలోనిగుర్తుతెలియనికారు వేగము గా ఢీకొనడంతో అక్కడికక్కడే ఆయన మృతి చెందినట్లు రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు పోలీసులు సమాచారం తెలియజేశారు,బైకును ఢీ కొట్టిన కారు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి కేసునమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు కూడేరు పోలీసులు తెలియజేశారు.

# ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య రిజిస్టర్ చెస్కోవాలి



**గార్లదిన్నె మార్చి 25 మనంన్యూస్** :' మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ మరియు మండల వ్యవసాయ అధికారి పి.సోమశేఖర్ యర్రగుంట్ల, మార్తాడు, గార్లదిన్నె రైతు సేవా కేంద్రాలాలో ఏపీఫర్ ( ఆంధ్రా ప్రదేశ్ ఫార్మర్స్ రిజిస్టర్)నమోదుని తనిఖీ చేసారు.రైతు విశిష్ట సంఖ్య నమోదు ఆఖరి తేదీ 29-03-2025 కావున రైతులు అందరూ గమనించాలి నమోదు చేస్కోవాలి అని కోరడం జరిగినది.కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలు,పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల భీమా,పంట కనీస మదత ధర పంట ఋణాలు పైన తెలిపిన పథకాలు ఆర్హులు అవలంటే ,సొంత భూమి ఉన్న ప్రతి రైతు విశిష్ట సంఖ్య కచ్చితంగా చేస్కుకోవాలని తెలియజేయడం జరిగింది. మంగళవారం వరకు గార్లదిన్నె మండలం 11,000 వేల రైతులు కి గను 4500 మాత్రమే నమోదు చేసుకున్నారు. కావున రైతులందరు ఆర్ఎస్కేకి వచ్చి ఆధార్ కార్డ్, పాస్ బుక్, వన్ బి , ఆధార్ లింక్డ్ మొబైల్ నమోదు చేసుకోవాలని తెలిపారు



# దెబ్బతిన్న అరటి,మొక్కజొన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె మార్చి 25 మనం న్యూస్** : పుట్లూరు మండలంలోని ఎల్లుట్ల, జంగంరెడ్డిపేట, మడ్డిపల్లి, కుమ్మనమల,రంగినేపల్లి గ్రామాలలో ఈదురు గాలులకు, అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి, మొక్కజొన్న పంట పొలాలను అధికారులతో కలిసి నియోజవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతుల పట్ల, వ్యవసాయ రంగం పట్ల ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు , వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు , సంబంధిత అధికారులతో సమీక్ష జరిపి, పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు సహాయం అందిం చేందుకు నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించి నట్లు తెలిపారు. రాజకీయాలకు సంబంధం లేకుండా నష్టపోయిన ప్రతి రైతు పేర్లు నమోదు చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అధికారులకు సూచించారు.అధికారులు ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా నష్టపోయిన ప్రతి రైతు పొలాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని కోరారు.ఇదే సందర్భంలో చేతికొచ్చిన పంటలు నేలకొరిగి నష్టం జరగడంతో రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారని.కానీ కొంతమంది రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసమని పేర్కొ న్నారు.రైతులకు అండగా ఉండి భరోసాను నింపి,రైతు సంక్షేమం కొరకు పాటుపడేందుకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.





# హంసాపల్లి గ్రామంలో అట్టహాసంగా పొలం పిలుస్తోంది కార్యక్రమం




**కూడేరు మార్చి 25 మనంన్యూస్:** మండల పరిధిలోనిలోని కొర్రకోడు పంచాయతీ హంసా పల్లి గ్రామంలో మండల వ్యవసాయ వ్యవసాయ అధికారి విజయకుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను గ్రామ రైతులకు తెలియచేసారు. అలాగే 1. రైతూసేవా కేంద్రాల ద్వారా రైతులకు విశిష్ట సంఖ్య ప్రాధాన్యత , మరియు నమోదును వేగవంతం చేయడం2. రబీ2024 -25లో వేసిన వేరుశెనగ, వరి పంటలలో సమగ్ర సస్యరక్షణ 3. మట్టి పరీక్షల ఆధారంగా సమగ్ర ఎరువుల యాజమాన్యం 5) కంది సాగుచేసిన రైతుల నుండి పంట సేకరణ : ఏపీఎంఐపి ద్వారా అందుతున్న సూక్ష్మ సేద్య యూనిట్ల మంజరీ ఎన్ఆర్జిఎస్ అమలవుతున్న పశువుల షెడ్ల గురించీ గ్రామ రైతులతో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు కిరణ్ కుమార్, కిషోర్, దేవేంద్ర, నరసింహులు మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఎంపీఈఓ సరస్వతి గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# నూతన రథం నిర్మాణం కొరకు విరాళం



**కూడేరు మార్చి 25 మనంన్యూస్** : కూడేరు మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణం కొరకు స్వర్గీయ బోయ దాసరి లక్ష్మీదేవి, భర్త దాసరి దాసన్న, వీరి కుమారులు అయిన దాసరి ఓబయ్య (లేట్), దాసరి నరసింహులు, దాసరి నారాయణ, దాసరి రామంజి, దాసరి శ్రీరాములు, దాసరి వెంకటేశులు వీరు తల్లిదండ్రులు జ్ఞాపకార్థం శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథమునకు విరాళాలు అందజేశారు,ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన దాతులను ఆలయ అర్చకుడు మహేష్ స్వామి కార్యనిర్వాహకులు విరాళాలు అందజేసిన దాతలనుఘనంగాసన్మానించారు, ఈకార్యక్రమంలో నూతన రథం కార్యనిర్వాహకులు కుమ్మర ఓబలప్ప, తోపుదుర్తి రామాంజనేయులు, అంకె సంగప్ప, ఎడమల ఈశ్వరయ్య, కుమ్మర వెంకట రాముడు, మల్లికార్జున, చిన్న వీరప్ప, దాసరి శ్రీరాములు, అంకె రమేష్, హొటల్ రాము తదితరులు పాల్గొనగా భక్తాదులు పెద్ద ఎత్తున విరాళాలు అందజేశారు.

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వ్యాఖ్యలను ఖండించిన అంజలి రమేష్ రెడ్డి




## హిందూపురం బిజెపి పట్టణ అధ్యక్షురాలు 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి

**హిందూపురం టౌన్ మార్చ్ 26 మనంన్యూస్ :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ సూచనల మేరకు నిన్న హిందూపురంలో జరిగిన సిపిఐ పార్టీ ఏర్పాటుచేసిన సదస్సులో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ భారత ప్రధాని నరేంద్ర మోడీ మతోన్మాదం విధానాలు అవలంబిస్తున్నారు అని అనడం తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి తెలియజేశారు సిపిఐ పార్టీ అవలంబిస్తున్న సిద్ధాంతాలు విధానాలు భారతదేశంలో చాలా రాష్ట్రాల్లో బెడిసి కొట్టింది ప్రజలకు మీ విధానాలు నచ్చకనే మిమ్మల్ని దూరం పెట్టడం జరిగింది ఇప్పటికైనా మీ సిద్ధాంతాలు విధానాలను మార్చుకొని అనవసరంగా నిందలు వేయడం సరికాదు మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పథకాలు ఎన్డీఏ హయాం లో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అందుతున్నాయి పీఎం కిసాన్ సన్మాన్ నిధి,ఆయుష్మాన్ భారత్,ప్రధానమంత్రిఆవాస్ యోజన, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు భారతదేశంలో ఉన్న అన్ని మతాలకు అన్ని కులాలకు అందుతున్నాయి ఇందులో మీకు మతోన్మాదం ఎక్కడ కనిపించిందిఇప్పటికైనామీప్రవర్తన మార్చుకొని తప్పుడు ప్రచారాలు మానుకొని ప్రజలు ఏమి కోరుకుం టున్నారో ఆ అంశాల పైన మీరు పోరాడితే మీ పార్టీకి ఎంతోకొంత మేలు చేసిన వారు అవుతారని తెలియజేశారు

# మల్లాపల్లిలో ఎంపీ నిధులతో సీసీ రోడ్లు ప్రారంభం

**గోరంట్ల మార్చి 25 మనంన్యూస్** : గోరంట్ల మండలం, మల్లాపల్లి పంచాయతీ,మల్లాపల్లిలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె. పార్థసారథి ఆదేశాల మేరకు (ఎంపీ నిధులతో) సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, జిల్లా కార్యదర్శి దేవా నరసింహప్ప, ఫిరోజ్ బాష, నాగేంద్ర, చాందు, టీఎన్ఎస్ఎఫ్ కార్తీక్ యాదవ్, ఈశ్వరయ్య, ప్రశాంత్,రెడ్డి చెరువు కట్ట కుమార్, రెడ్డి చెరువు కట్ట నరేష్ మరియు మల్లాపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ప్రతి రేషన్ కార్డుకు ఈ-కేవైసితప్పనిసరిగా వేయించాలి

## - డీలర్లకు హెచ్చరించిన తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి



**శెట్టూరు మార్చి 25 మనంన్యూస్ :** ప్రభుత్వం ద్వారా అందజేసిన రేషన్ కార్డుకలిగిన ప్రతీ కుటుంభంతో బియ్యం కార్డుకు తప్పకుండా ఈ-కే వైసి చేయించాలని తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి డీలర్ల సమావేశంలో హెచ్చరించారు. మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు మంగళవారం రేషన్ డీలర్లకు సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతీ డీలర్ ఈ నెల 31లోగా ఆయా గ్రామాలలో డీలర్ పరిధిలో ఉన్న ప్రతీ కుటుంభంతోను వేలిముద్రలు వేయించి ఆ కుటుంబాలకు నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు.ఎందుకంటే ప్రభుత్వం అందించే ప్రతీ సంక్షేమ పథకాలు రేషన్ కార్డు ద్వారానే ముడిపడి ఉన్నాయి కావున పెండింగ్ జాబితాలో ఉన్న ప్రతి లబ్ధిదారులతో వేలిముద్రలు వేయిం చాలన్నారు. అలాగే ప్రతి రేషన్ డీలర్ లబ్ధిదారులకు ప్రతి నెల ప్రభుత్వం అందించే బియ్యం, చక్కెర, కంది బేడలు,ఇతర నిత్యావసర సరుకులను ఎటువంటి తేడాలు లేకుండా సంపూర్ణంగా అందించాలని ఎవరైనా మాకు అన్యాయం జరిగిందని మా దృష్టికి వచ్చినట్లైతే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీయస్డీటీ అన్సూర్ మం డల పరిధిలో ఉన్న రేషన్ డీలర్లు రేషన్ పంపిణీ వాహన దారులు పాల్గొన్నారు.

# పొలిట్ బ్యూరో సభ్యుడు టిడి జనార్ధన్‌కి ఘన స్వాగతం

– ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో ఘన స్వాగతం పలికిన అర్బన్ నాయకులు – అర్బన్ నియోజకవర్గంలో నేతల అభిమానాన్ని మరువలేనన్న టీడీ జనార్ధన్

**అనంతపురం సిటీ ప్రతినిధి, మార్చి 25 మనం న్యూస్ :**
తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్ అనంతపురం నగరానికి వచ్చిన నేపథ్యంలో అర్బన్ నియోజకవర్గ టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో పెద్ద ఎత్తున నాయకులు తరలి వచ్చి టిడి జనార్ధన్ కు స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, ఇతర అర్బన్ నాయకులు జనార్ధన్ ని కలిశారు. పుష్పగుచ్చాలు అందజేస్తూ అభిమా నాన్ని చాటుకున్నారు.



పలువురు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం నియోజక వర్గంలో పార్టీ పరిస్థితుల గురించి చర్చించారు. గతం కంటే టీడీపీ ఇప్పుడు అర్బన్ చాలా బలంగా ఉందని నాయకులు తెలిపారు. అందరూ ఐకమత్యంగా పార్టీ కోసం పని చేస్తున్నట్టు వివరించారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ అధిష్టానం తగిన న్యాయం చేస్తుందని టీడీ జనార్ధన్ అన్నారు. మీరు చూపించిన అభిమానాన్ని మరులేనని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, తెలుగుమహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, ఆర్యవైశ్య నాయకుడు తాటి మధు, టీడీపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, ఓంకార్ రెడ్డి, గోపాల్ గౌడ్, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, తెలుగుమహిళా నాయకురాళు ్ళ వడ్డే భవాని, చరిత, ఆయేషా, టీడీపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

– టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు – అన్ని రకాల కుల వృత్తుల వారికి అండగా కూటమి ప్రభుత్వం

**అనంతపురం సిటీ ప్రతినిధి మార్చి 25 మనంన్యూస్ :**
అనంతపురం నగరంలోని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు వారి వ్యక్తిగత కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర



ప్రసాద్ సూచనల మేరకు పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని దానిని మరింత ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా మహిళా సంఘాల పార్టీల ద్వారా మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తల ద్వారా పథకాన్ని వివరించి దానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. అలాగే ఈ పథకంలో 18 రకాల కుల వృత్తులకు ట్రైనింగ్ ను ఇచ్చి వారికి రోజువారి కూలీ 500 రూపాయలు ఇస్తూ వారికి రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ టీం పవన్ కుమార్,సుధాకర్ ,మహిళా సంఘాల ఆర్పీలు, మహిళా నాయకురాలు గౌరీ, పద్మావతి, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు

# వేసవి నీటి ఎద్దడి రానీయకుండా అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె మార్చి 25 మనం న్యూస్ :**
పుట్లూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల కారణంగా చేతికొచ్చిన పంట అకస్మాత్తుగా నేలకొరిగి రైతులకు చాలా తీవ్ర నష్టం జరిగిందని బాధను వ్యక్తం చేశారు. వేసవి దృష్ట్యా విద్యుత్ అంతరాయం జరగకుండా విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అగ్రికల్చర్, హౌసింగ్ సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. ముఖ్యంగా ప్రతి గ్రామంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ ల ద్వారా నీటి సమస్య రానీయకుండా చూడాలని పేర్కొన్నారు. అధికారులు ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కొన్ని గ్రామాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అలాగే గ్రామాలలో పారిశుద్ధ్య పనుల మీద శ్రద్ధ వహించాలని తెలిపారు. మహిళా దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ప్రారంభించిన మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ – ఉచిత కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా నియోజవర్గానికి 500 మంజూరు అయినట్లు తెలిపారు. ట్రైనింగ్ తర్వాత కుట్టు మిషన్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధికి అందరూ సమన్వయంతో పనిచేసి ఆగిపోయిన అభివృద్ధిని, ఇంకా చేయాల్సిన అభివృద్ధి సాదిద్దామని అన్నారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



# క్రికెట్ బెట్టింగ్‌కు దూరంగా ఉండండి

– క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు, పందెం రాయుళ్లపై ప్రత్యేక నిఘా – యువత చక్కని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు...
– కుటుంబాలను కబలిస్తున్న బెట్టింగ్ భూతం – తల్లిదండ్రుల ఆశయాలను నాశనం చేయొద్దు..– శింగనమల సీఐ కౌలుట్లయ్య

**గార్లదిన్నె మార్చి 25 మనంన్యూస్ :**
ఐపీఎల్ 2025 క్రికెట్ మ్యాచ్లను ఆసరాగా తీసుకొని, అమాయక ప్రజలను, యువకులను టార్గెట్ గా చేసుకొని ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చనే ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ ఎంతోమంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్న క్రికెట్ బెట్టింగ్ అంతం చేయడానికి సిద్ధంగా ఉందని శింగనమల సీఐ కౌలుట్లయ్య అన్నారు. ఇటీవల బెట్టింగ్ యాప్స్ వలన చాలామంది ఈజీ మనీకి అలవాటు పడి పెట్టుబడి పెడుతూ చివరికి అప్పుల ఊబిలో కురిగిపోతూ ఆర్థికంగా నాశనం నాశనం అవ్వడమే కాక తీవ్ర మానసికతో ఆత్మహత్యలకు




పాల్పడుతున్నారు. కనుక ఎవరూ కూడా కష్టపడకుండా వచ్చే నగదుకు ఆశపడి బెట్టింగ్ రాయుళ్ల చేతుల్లో చిక్కుకోవద్దని, మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని... శ్రమించేదే శాశ్వత సంపాదనన్నారు. మీ పిల్లలు స్నేహితులు బెట్టింగ్ వైపు మొగ్గుచూపితే వారికి అవగాహన కల్పించండి. మీ కుటుంబాన్ని భవిష్యత్తుని కాపాడుకోవడానికి బెట్టింగ్ లకు వీలైనంత దూరంగా ఉండి మీ భవిష్యత్తును కాపాడుకోవాలని అన్నారు. ప్రజలను మోసం చేసే వారిని ఉపేక్షించమని క్రికెట్ బెట్టింగ్ నిర్వహించిన ప్రోత్సహించిన వారిపై ఆంధ్రప్రదేశ్ జూదం చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. యువత ఈ మాయలో పడకుండా తల్లిదండ్రుల ఆశయాలు నాశనం చేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలని సిఐ కౌలుట్లయ్య అన్నారు

# సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణము కొరకు విరాళం



**కూడేరు మార్చి 25 మనంన్యూస్ :** స్థానిక మండల కేంద్రంలోని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం నూతన రథం నిర్మాణం కొరకు ఏమినేని పుల్లయ్య నాయుడు జ్ఞాపకార్థం వీరి కుమార్తె,ఏమి నేని శ్యామల మంగళవారం నూతన రథం నిర్వాహకులకు పెద్దలకు 25,116 రూపాయలు విరాళం అందజేశారు,ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన దాతలను రథంనిర్వాహకులైనపెద్దలుఆలయఅర్చకుడుమహేష్‌స్వామివారిని శాలువాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నూతన రథం కార్య నిర్వాహకులు అంకేసంగప్ప, తోపుదుర్తి రామచంద్రప్ప, మల్లికార్జున నాయుడు, చిన్న వీరప్ప, కుమార్ గౌడ్, చింతల నాయుడు,తదితరులుపాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీని పరామర్శించిన జేసీ ప్రభాకర్ రెడ్డి



**గుత్తిరూరల్ మార్చి 25 మనంన్యూస్:** గుత్తి మాజీ ఎంపీపీ కోన మురళీధర్ రెడ్డి ఇంటిపై గుర్తుతెలియని దుండగులు సోమవారం రాత్రి దాడిచేశారు. ఈ విషయం తెలుసుకున్న తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మంగళవారం కోన మురళీధర్ రెడ్డి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగాఉండాలని భరోసా ఇచ్చారు.

# గుత్తిలో అంగన్వాడీల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన ఐసిడిఎస్ పిడి



**గుత్తి రూరల్ మార్చి 25 మనంన్యూస్ :**
అనంతపురం జిల్లాలోని 11 ఐసీడీఎస్ ప్రాజెక్టులను త్వరలోనే సందర్శిస్తానని ఐసీడీఎస్ పీడీ నాగమణిచెప్పారు. గుత్తిలో మంగళ వారం అంగన్వాడీల శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు అనంతపురం అర్బన్, రూరల్ ప్రాజెక్టులను మాత్రమేసందర్శించానన్నారు. అంగన్వాడీలకు శిక్షణ పూర్తయిన తర్వాత అన్ని ప్రాజెక్టులను సందర్శిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో భారతి, పర్సనల్ సిడిపిఓ నాగమణి, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినికిడి యంత్రాలు పంపిణీ

**రామగిరి మార్చి 25 మనంన్యూస్:** మండల కేంద్రమైన రామగిరిలో మంగళవారం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి వారు వినికిడి లోపం గల వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా వినికిడి మిషన్లు పంపిణీ చేశారు. దీన్ దయాల్ శ్రావణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగిరి, ఆత్మకూరు మండలాల్లో వినికిడి లోపం ఉన్న 27 మందికి వినికిడి మిషన్లు ఉచితంగా అందజేశారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలతో తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు, కనగానపల్లి మండల మహిళ కమిటీ కార్యదర్శి అరుణలుపాల్గొన్నారు. ఈమహోన్నతకార్యక్రమంనిర్వహిస్తున్నసంస్థ ప్రతినిధులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేసారు.



# మధూడిలో భూ రీసర్వే పై గ్రామసభ

- తహసిల్దార్ సుబ్బారావు



**అగళి, మార్చి 25 మనం న్యూస్ :** మండల పరిధిలోని మధూడి గ్రామంలో రీసర్వేపై తహసిల్దార్ సుబ్బారావు ఆధ్వర్యంలో మంళవారం గ్రామసభ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు తమ భూమిని రీసర్వే చేసుకునేవారు ఎలాంటి ఫీజులు లేకుండా ఉచితంగా సర్వే,సబ్ డివిజన్ చేయించుకో వచ్చునని అన్నారు.సర్వేలో భూములు ఎవరైతే సాగు చేస్తున్నారో వారికి పట్టాదార్ పాస్ పుస్తకం ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పాసు పుస్తకాల్లో తప్పు ఒప్పులున్నా రైతులు ఈ భూ రీసర్వే ద్వారా ఎవరు హక్కుదారులో నిర్ణయిం చడం జరుగుతుందన్నారు. దీంతో రైతులు భూములను సర్వే చేయించుకొని పక్కాగా హక్కులు, పట్టాదార్ పాస్ పుస్తకాన్ని పొందవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, నాయకులు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు తిప్పేస్వామి, వైస్ ఎంపీపీ విమల సదానందారాధ్య,చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షులు ఎం. శ్రీదర్, ఆర్ ఐ చంద్రశేఖర్ రావు, మండల సర్వేయర్ మారుతి ప్రసాద్,విలేజ్ సర్వేయర్లు రంగరాజు,జీవన్, లిఖిత్, వీఆర్వోలు చంద్రమౌళి, దొడ్డేగౌడ్, వీఆర్ఏలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు

# మడకశిర అర్బన్ సీఐగా బాధ్యతలను స్వీకరించిన నగేష్ బాబు



**మడకశిర, మార్చి 25,మనంన్యూస్:** మడకశిర అర్బన్ సిఐగా ఎస్. నగేష్ బాబుమంగళవారంతనపదవి బాధ్యతలను స్వీకరించారు. కర్నూల్ సిఐడి విభాగంఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన మడకశిర అర్బన్ సిఐగా బదలిపై రావడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మడకశిర అర్బన్ పోలీసు స్టేషన్ పరిధిలో మట్కా, పేకాట, తదితర జూదములు, అక్రమ ఇసుక రవాణా, కర్నాటక అక్రమ మద్యం అమ్మకాలు, తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలనకు కఠిన చర్యలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రశాంతతకు మారుపేరైన మడకశిరలో శాంతిభద్రతలు పరిరక్షణకు, అన్ని పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, సమాజ సేవకులు, తదితరులు,ప్రజలు తమవంతు బాధ్యతగా పోలీసులకు సహకరించాల్సిందిగా సీఐనగేష్‌బాబుకోరారు.స్థానిక ఏఎస్ఐ ముత్యాలు, హెడ్ కానిస్టేబుళ్ళ, పోలీసు కానిస్టేబుళ్ళు, మహిళా కానిస్టేబుళ్ళు, హెూం గార్డులు కొత్తగా బాధ్యతలను చేపట్టినఅర్బన్‌సీఐ నగేష్ బాబుకు స్వాగతం పలికి పరిచయం చేసుకున్నారు.

# బాల్యవివాహాల నిరోధక చట్టంపై అవగాహన

మండల వైద్యాధికారి గౌతమి

**గార్లదిన్నె మార్చి 25 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని , స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మంగళవారం పాఠశాల విద్యార్థునులకు లింగ వివక్షత, బాల్యవివాహాల నిరోధక చట్టంపై, ప్రాథమిక వైద్యాధికారి గౌతమి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని భ్రోణ హత్యలు చేసిన వారిపై పిసిపిఎన్‌డి యాక్ట్ చట్టం ప్రకారము మూడు సంవత్సరములు జైలు శిక్ష, 10000,రు జరిమానా విధించబడును అదే విధంగా బాలవివాహములు నిషేధించడంలో గ్రామ కమిటీలు వివాహ నిశ్చితార్థం ముందే పోలీస్ స్టేషన్‌లకు ఫిర్యాదు చేయవలెను ఈ కార్యక్రమము నకు హెల్త్ ఎడ్యుకేటర్,సి,వెంకటేష్, సి హెచ్ ఓ, లోకనాథ్, పీహెచ్ ఎన్, అరుణ కుమారి, ఎం పి హెచ్ ఎస్ , విశ్వనాథ్ మరియు, కృష్ణమోహన్, ఏఎన్ఎం,సావిత్రి, హెచ్ఎం, సుంకన్న, మరియు, విద్యార్థనులు, పాల్గొన్నారు,



# కూటమి పాలనలో మైనార్టీ లకు చేసింది శూన్యం

నగర మేయర్ మహమ్మద్ వసీం




**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 25 మనంన్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ 10 నెలల పాలనలో ముస్లిం మైనారిటీలకు చేసింది శూన్యమని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఓట్ల కోసం ముస్లిం మైనారిటీలకు అనేక హామీలను గుప్పించారన్నారు. అధికారంలోకి వస్తే ముస్లిం మైనారిటీలకు రూ.5 లక్షల లోన్ లు ఇస్తామన్నారని మరి అధికారంలోకి వచ్చారు కదా ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. అదే విధంగా హజ్ యాత్రకు లక్ష రూపాయల సాయం,దుల్హన్ పథకం ద్వారా వివాహాలకు రూ.లక్ష ఆర్థిక సాయం హామీలు ఎందుకు అమలు కావడం లేదని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనం 6 నెలల బకాయిలు మాత్రమే చెల్లించారని మిగిలినది మళ్ళీ రంజాన్ కు ఇస్తారా అన్నారు.అదే విధంగా వైసీపీ పాలనలో రాష్ట్రం నుండి హజ్ యాత్ర కు వెళ్లేందుకు విజయవాడ నుండి ఎంభార్గేషన్ పాయింటు ఏర్పాటు చేయిస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్చి 18 న విజయవాడ నుండి హజ్ యాత్రకు వెళ్లే అవకాశం లేకుండా ఎంభార్గేషన్ పాయింటు తొలగిస్తూ జీఓ ఇచ్చినా రాష్ట్రంలోని కూటమి నేతలు కానీ టీడీపీలోని మైనార్టీలు కానీ దానిని కొనసాగించే కనీస ప్రయత్నం కూడా చేయలేదని విమర్శించారు. ప్రతి ముస్లిం జీవితంలో ఒక్కసారి అయినా హజ్ యాత్రకు వెళ్ళాలి అన్నది వారి కళ అని ఆ కళను సాకారం చేసేందుకు విజయ వాడలో ఎంభార్గేషన్ పాయింటు ఏర్పాటు వల్ల ఒక్కో హజ్ యాత్రికులకు రూ.83 వేలు అదనపు భారం పడుతుంటే ఆ భారం భరించాలని నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్రం దృష్టికి తీసుకువెళ్లినా కేంద్రం స్పందించకున్నా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 24 గం. లలో రూ.14.51 కోట్లు నిధులు విడుదల చేసి మైనార్టీల పట్ల తమకున్న ఆప్యాయత చాటుకున్నారన్నారు. నేడు కూటమి పాలనలో మాటలు తప్పా మైనార్టీలకు చేసింది ఏమి లేదన్నారు.అదే విధంగా మసీదుల మరమ్మతులు నిధులు ఇస్తామంటూ మాటలు చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.విదేశీ విద్య పథకంలో ఒక్క విద్యార్థి విదేశాలకు వెళ్ళలేదని,రంజాన్ సమీ పిస్తున్నా రంజాన్ తోఫా ఊసేలేదని విమర్శిం చారు.గత వైసీపీ పాలనలో జిల్లాకు ఇఫ్తార్ విందుకు రూ.5 లక్షలు కేటాయిస్తే నేడు రూ.3.5 లక్షలు మాత్రమే కేటాయించారని నిధులు పెంచాల్సింది పోయి తగ్గించడంలోనే ముస్లింల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో తెలియచేస్తోందన్నారు.పార్లమెంట్‌లో కేంద్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లును వ్యతిరేకిం చాలని,కూటమి ప్రభుత్వం ప్రజాల వైపో ఎన్డిఏ వైపో చూడాలని రాష్టంలోని ముస్లిం మైనారిటీలం తాచుస్తున్నారన్నారు.ఇప్పటికైనా ముస్లిం మైనా రిటీలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని ఆయన సూచించారు.

# పేదలకు అండగా ఉంటాం

- విద్యారణ్య నగర్ వాసులకు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి భరోసా



**అనంతపురం రూరల్, మార్చి 25, మనంన్యూస్ :** తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనూ విద్యారంగనగర్ లో ఇల్లను కూల్చివేయాలంటూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఏళ్ల తరబడి నివాసాలు ఉంటున్న పేదలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని నేను ఎమ్మెల్యేగా ఉన్నంతవరకు మీ ఇళ్ల జోలికి ఎవరు రారని భరోసా ఇచ్చి అందుకు పూర్తి ఆధారాలను కలెక్టర్ ద్వారా హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయించడం వల్ల ఆ ప్రక్రియ ఆగిపోయిందని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైసిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తెలిపారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం విద్యారణ్య నగర్ లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇళ్ల కూల్చివేత బాధితులతో మాట్లాడారు. 106-1 సర్వే నెంబర్ లో 68 సెంట్లలోని ఇళ్ల కూల్చివేతపై హైకోర్టులో స్టే తెచ్చామని వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత హైకోర్టు మరో మరో 68 సెంటర్లలో ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. గతంలో లాగానే కోర్టులో కౌంటర్ దాఖలు చేయడంలో అధికారులు చొరవ తీసుకోలేదన్నారు. స్థానిక ఎంఎల్ఏ సునీత మౌనం దాల్చడం వెనక ఆంతర్యంఏమిటిఅనిప్రశ్నించారు.ఏది ఏమైనా పేదలకు నేను పూర్తిగా ఉండగా ఉంటాను. కోర్టు ఖర్చులు కూడా తానే భరిస్తాను. ఈ విషయంపై ఏ చిన్న ఇబ్బందులువచ్చినతానే స్వయంగా లాయర్లతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని. పేదలు ఎవరూ ఆందోళన చెందొద్దని పేర్కొన్నారు.

# శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అనంతపురంలో సేవా కార్యక్రమాలు

- కళాశాల కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి మాతృమూర్తి శ్రీమతి ఆలూరు నారాయణమ్మ వర్ధంతిని పురస్కరించుకుని రక్తదానం, అన్నదానం, సేవా కార్యక్రమాలు - జొన్నలగడ్డ పద్మావతి చీరలు పంపిణీ



**గార్లదిన్నె, మార్చి 25 మనం న్యూస్:** శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎస్ఆర్ఐటి ),అనంతపురం వేదికగా మంగళవారం ఆలూరు నారాయణమ్మ 18వ వర్ధంతిని పురస్కరించుకుని, కళాశాల మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాల్లో భాగంగా, కాలేజీ క్యాంపస్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్దఎత్తున పాల్గొని మానవత్వాన్ని చాటారు. ప్రత్యేకంగా, కళాశాల కార్యదర్శి శ్రీ ఆలూరు సాంబశివ రెడ్డి స్వయంగా రక్తదానం చేసి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు.అంతేకాక, కళాశాలలో పనిచేస్తున్న మహిళా నాన్-టీచింగ్ సిబ్బందికి చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీని మాజీ శాసనసభ్యురాలు మరియు కళాశాల చైర్‌పర్సన్ జొన్నలడ్డ పద్మావతి స్వయంగా నిర్వహించారు.అనంతరం కళాశాల సిబ్బంది,





విద్యార్థులందరికీ భోజనాన్ని అందిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణ శాంతియుతంగా, సేవామయంగా మారింది. ఆలూరు నారాయణమ్మ జీవితకాలం పాటు సేవా దృక్పథంతో జీవితాన్ని గడిపారు. సామాజిక సేవకు ప్రాముఖ్యత ఇచ్చిన ఆమె ఆత్మీయ స్మృతిలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు ప్రతి హృదయాన్ని తాకాయి. తల్లిగారి ఆశయాలను కొనసాగిస్తూ, ప్రతి ఏడాది ఈ రోజు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని కళాశాల నిర్వాహకులు తెలిపారు.

## కాణిపాకం వరసిద్ధి వినాయకుడి దర్శనం

ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు - ఎంఎస్ రాజు తనయుడు



**మడకశిర, మార్చి 25,మనం న్యూస్:** చిత్తూరు జిల్లా లోని ప్రసిద్ధి చెందిన కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజుగారుతో పాటు కుమారునితో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో దేవాలయం వస్త్రం వేసి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేతో పాటు అతని కుమారుడిని దీవించి స్వామివారి ప్రసాదం అందించారు.

## అధైర్య పడొద్దు.. ప్రభుత్వం ప్రతి రైతును ఆదుకుంటుంది

- పంట నష్టపోయిన రైతుల కన్నీరు తుడిచిన పరిటాల శ్రీరామ్
- గాలి, వానలకు దెబ్బతిన్న పంటల్ని పరిశీలించిన శ్రీరామ్
- రు.3.53లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్



**ధర్మవరం మార్చి 25 మనం న్యూస్** : అకాల వర్షం, వడగండ్ల వానకు పంటలు కోల్పోయిన ప్రతి రైతును తమ ప్రభుత్వం ఆదుకుంటుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. తాడిమర్రి మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను మంగళవారం పరిటాల శ్రీరామ్ పరిశీలించారు. దాడితోట పంచాయతీ లోని దాడితోట, తురకవారిపల్లి, నాయనపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. పంట నష్టపోయిన రైతులను కలుసుకొని దెబ్బతిన్న పంటల్ని పరిశీలించారు. 252 ఎకరాల్లో అరటి, 2ఎకరాల్లో తమలపాకు, 5ఎకరాల్లో దానిమ్మ తోటలు దెబ్బతిన్నాయని తెలుసుకున్నారు. మొత్తం 120మంది రైతులకు నష్టం వాటిల్లినట్టు సంబంధిత అధికారులు తెలిపారు. పెద్ద వీరనారప్ప 4ఎకరాల్లో అరటి పంటను సాగు చేయడం జరిగింది. ఆదివారం నుంచి కోతలు చేయాల్సి ఉందన్నారు. మొత్తం 50టన్నుల దిగుబడి రాగా.. టన్ను 16వేల చొప్పున కొనుగోలు చేసేలా ఒప్పందం కుదిరింది. ఇంతలోనే వడగండ్ల వర్షానికి పంట



దెబ్బతిందని వీరనారప్ప కన్నీరు పెట్టుకున్నారు. అలాగే నాగమునెమ్మ 3ఎకరాలు కౌలుకు తీసుకుని పంట సాగు చేయగా.. వడగండ్ల వర్షానికి పంట మొత్తం పోయిందని విలపించింది. బాధిత రైతులను శ్రీరామ్ ఓదార్చారు. ఎవరూ అధైర్యపడవద్దని తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అకాల వర్షాలు, వడగండ్ల వానకు చేతికొచ్చిన పంటలు దెబ్బతినడం చాలా బాధాకరమన్నారు. ఏ రైతును కదిలించినా కన్నీరు వస్తోందన్నారు. ఈ పంట నష్టంపై ఇప్పటికే రెవెన్యూ, హార్టీకల్చర్ అధికారులు అంచనాలు వేస్తున్నారన్నారు. ఇందులో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా నివేదికలు పంపాలని అధికారులను కోరారు. కచ్చితంగాబాధితరైతుల్ని ప్రభుత్వం ఆదుకుంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.

ముగ్గురికి రు. 3. 53లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్ : వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ముగ్గురికి పరిటాల శ్రీరామ్ మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. తాడిమర్రి మండలం దాడితోటలో పంట నష్టాన్ని చూసేందుకు వెళ్లిన సమయంలో ముగ్గురికి ఈ చెక్కులు అందించారు. తాడిమర్రి మండలం పెద్దకోట్ల గ్రామానికి చెందిన మల్లేసుకు 25వేలు, చిన్నచిగుళ్లరేవు గ్రామానికి చెందిన వీరారెడ్డికి 45వేలు, తాడిమర్రి గ్రామానికి చెందిన చింతమ్మకి రు. 2. 82లక్షల చొప్పున మొత్తం 3లక్షల 53వేల రూపాయలు సాయం అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎంత సాయం చేసేందుకైనా సిద్ధంగా ఉందన్నారు. ఆరోగ్య శ్రీ వర్తించని వారికి.. ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా అదుకుంటున్నారని శ్రీరామ్ చెప్పారు.

## ఇదే నెల 31లోగ ఇంటి ఖాళీ స్థలం పన్నులు బకాయిలను చెల్లించండి

ఒకే సారి చెల్లిస్తే 50శాతం రాయితీ - కమిషనర్ రంగస్వామి



**మడకశిర, మార్చి 25,మనంన్యూస్:** ఇదే నెల 31లోగ ఇంటిపన్ను, ఖాళీ స్థలం పన్నులను ఒకే సారి చెల్లిస్తే 50 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు మడకశిర నగర పంచాయతీ కమిషనర్ వై. రంగస్వామి తెలిపారు. మంగళ వారం తన కార్యాలయంలో విలేకరుల తో ఆయన మాట్లాడుతూ పంచాయతికి బకాయిలు ఉన్న ఇంటి, ఖాళీ స్థలాలకు సంబందించిన పన్ను బకాయిలను ఇదే నెల 31లోపల ఒకేసారి చెల్లిస్తే అలాంటివారికి ప్రభుత్వం జిఓ నంబర్ 46 ఉత్తర్వులను జారిచేసిందన్నారు. ఈ ఆదేశాల మేరకు ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను బకాయిలను ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు అరియర్, ఈ ఆర్థిక సంవత్సరం పన్ను బకాయిలను కరెంట్ 50శాతం వడ్డీతో 31లోపు ఒకేసారి ఏక మొత్తంలో చెల్లించి, మిగతా 50శాతం వడ్డీ రాయితీ పొందవచ్చన్నారు. ఈ సదుపాయం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే పన్ను బకాయిలు లేకుండా వడ్డీ కట్టిన వారందరికి కూడా వర్తిస్తుందన్నారు. వడ్డీలో 50శాతం రాబోవు ఆర్థిక సంవత్సరం పన్నులకు జమా అవుతుందన్నారు. కావున నగరపంచాయతీ పరిధిలోని ప్రజలు ఈ సదావకాశంను సద్వినియోగం చేసుకుని ఆస్తి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు వెంటనే చెల్లించి నగరపంచాయతీ అభివృద్ధికి తోడ్పడా ల్సిందిగా కమిషనర్ రంగస్వామి కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ మురళిధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇదే నెల 31లోగ ప్రతి బియ్యం కార్డుకు ఈ-కేవైసి తప్పనిసరిగా చేయించాలి

- మండల డీలర్లు సమావేశంలో సిఎస్డీటీ నవీన్ కుమార్



**అమరాపురం, మార్చి 25,మనంన్యూస్:** మండలంలోని ప్రతి బియ్యం కార్డులలో ఉన్న లబ్ధిదారులతో ఈ నెల 31లోపల తప్పనిసరిగా ఇకెవైసి చేయించాల్సిందిగా అమరాపురం మండలం సిఎస్డీటీ నవీన్ కుమార్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్డిటి మాట్లాడుతూప్రభుత్వం దారిద్యరేఖకు దిగువ ఉన్న పేదలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులు బియ్యం కార్డుకలిగిన ప్రతీ కుటుంభంతో కార్డులోని లబ్ధిదారులతో తప్పకుండా ఈ-కే వైసి చేయించాలన్నారు. ప్రతీ డీలర్ ఈ నెల31లోగా మీ షాపు పరిధిలోని బియ్యం కార్డులో ఉన్న వారు ఈ కె వైసి చేసుకుంటేనే బియ్యంతో పాటు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతాయని లేని పక్షంలో నష్టం జరిగే అవకాశం ఉంటుందన్నారు. కావున ఆయా గ్రామాలలో డీలర్ పరిధిలో ఉన్న ప్రతీ కుటుంభంతోను వేలిముద్రలు వేయించి ఆ కుటుంబాలకు నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. ప్రభుత్వం అందించే ప్రతీ సంక్షేమ పథకాలు రేషన్ కార్డు ద్వారానే ముడిపడి ఉన్నందున పెండింగ్ జాబితాలో ఉన్న ప్రతి లబ్ధిదారులతో వేలిముద్రలు వేయించాలన్నారు. అలాగే ప్రతి రేషన్ డీలర్ లబ్ధిదారులకు ప్రతి నెల ప్రభుత్వం అందించేబియ్యం,చక్కెర,ఇతరాత్రఇతర నిత్యావసర సరుకులనుఎటువంటితేడాలులేకుండాసం పూర్ణంగాఅందించాలన్నారు. ఎవరైనా మాకు అన్యాయం జరిగిందని మా దృష్టికి వచ్చినట్లైతే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని సిఎస్డిటి నవీన్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు బంగారు పాళ్యం తిప్పేస్వామి, మండలంలోని డీలర్లు, రేషన్ పంపిణీ వాహన దారులు పాల్గొన్నారు.

## పేకాట రాయళ్లను అరెస్ట్ చేసిన ఎస్ఐ గోపి

**తనకళ్ళు,మర్చి 25 మనంన్యూస్ :** మండల పరిధిలోని మలిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ శివారులో పక్క సమాచారం తెలుసుకున్న ఎస్సై గోపి వారి బృందం మెరుపు దాడి చేసి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు, వారి వద్ద నుండి 8150 /- రూపాయలనుస్వాధీనంచేసుకున్నట్లుతెలిపారు. ఎస్సై మాట్లాడుతూఅసాంఘిక కార్యక్రమాలుఎవరుచేసినప్పటికీఉపేక్షించబోయేప్రసక్తే ఉండదు అని ఎవరైనా అట్లా గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు చేసినట్లయితే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.



## తప్పు చేసినవారు చట్టానికి బయపడాల్సిందే

- విధులు నిర్వహణలో నిర్లక్ష్యంనకు స్వస్తి పలకాలి - న్యాయం కోసం స్టేషన్ కు వచ్చిన వారిని గౌరవిద్దాం - అర్బన్ సీఐ నగేష్ బాబు



**మడకశిర, మార్చి 25,మనంన్యూస్:** తప్పులు చేసినవారు చట్టానికి భయపడే విదంగా పోలీసుల వ్యవహారం శైలీ వుండాలని మడకశిర అర్బన్ సీఐ బాధ్యతలు చేపట్టిన సీఐ ఎస్. నగేష్ బాబు తెలిపారు. మంగళవారం సీఐగా పదవిబాధ్యతలను చేపట్టిన తర్వాత ఆయన అర్బన్ పోలీసు స్టేషన్ లోని లాకప్, రికార్డులు, గదులు, రిసెప్షన్ కౌంటర్ లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం గదులను వెంటనే పరిశుభ్రం చేయించాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాల్సిందిగాఆయన ఏఎస్ఐ కు సూచించారు. అనంతరం తన కార్యాలయంలో ఆయన అర్బన్ పోలీసు స్టేషన్ లోని సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది తమ విధులు నిర్వహణలో జాప్యం చేయకుండా, నిర్లక్ష్యం విడ నాడాలని, సమస్యలు పరిస్కారం కోసం పోలీసు స్టేషన్ కు వచ్చిన ప్రజలను గౌరవించాల్సిందిగా ఆయన పలు సూచనలు, సలహాలు నిచ్చారు. పోలీసులు, ప్రజలు వేరు కాదని,శాంతి భద్రతలు పరిరక్షణకు రెండు కళ్ళు లాంటి వారన్నారు. మడకశిర అర్బన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలనకు ప్రజలను భాగస్వామ్యం చేసుకుని ప్రశాంత వాతావరణంలో జనజీవన స్రవంతి సాగేందుకు ప్రతి ఒక్కరితో మమేకమై పోలీసు శాఖకు మంచి పేరుప్రతిష్టలు తెచ్చేవిదంగా పాటుపాడుదామని అర్బన్ సీఐ ఎస్. నగేష్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్ఐలు ముత్యాలు, రెడ్డి, పోలీసు హెడ్ కానిస్టేబుళ్ళు, పోలీసు కానిస్టేబుళ్ళు, మహిళా కానిస్టేబుళ్ళు, హెూం గార్డులు పాల్గొన్నారు.

## అక్రమంగా కర్ణాటకకు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్ : ఎస్ ఐ వీరేష్



**అగళి, మార్చి 25 మనంన్యూస్** : మండల పరిధిలోని పి బ్యాడిగెర గ్రామ సమీపంలోని కర్ణాటక బార్డర్ వద్ద మంగళవారం ఉదయం 11. 30 గంటల సమయంలో అగళి గ్రామస్తుడు భూతేష్ వయసు 24 సం అను వ్యక్తి అక్రమముగా ఇరిగేపల్లి వద్ద సువర్ణముఖి వంక నుండి కర్నాటకకు ట్రాక్టర్ నందు ఇసుకను రవాణా చేస్తుండగా సదరు వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను సీజ్ చేయడము జరిగిందని స్థానిక ఎస్ ఐ వీరేష్ తెలిపారు.

# ఆ హత్యాయత్నం వెనుక ప్రకాష్ రెడ్డి పాత్ర ఉంది

- మాజీ సర్పంచ్ పై దాడిపై ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందన - ప్రైవేటు ఆసుపత్రిలో మోహన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే సునీత
- రాజకీయ, భూ తగాదాలే ఈ హత్యాయత్నానికి కారణం - ప్రకాష్ రెడ్డి అండ లేకుండా ఇంత ధైర్యంగా ఇది చేయలేరన్న సునీత



**రాప్తాడు,మార్చి 25,మనంన్యూస్:** అనంతపురం నగర సమీపంలో మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి పై జరిగిన హత్యాయత్నం వెనుక.. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హస్తం ఉండొచ్చని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రుద్రంపేట సమీపంలోని మదర్ థెరిస్సా కాలనీలో గాండ్లపర్తి కొత్తపల్లి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డిపై సోమవారం మధ్యాహ్నం హత్యాయత్నం జరిగింది. బాధితుడు నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా.. ఎమ్మెల్యే పరిటాల సునీత అతన్ని పరామర్శించారు. దాడి వెనుక ఉన్న ఉద్దేశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి మోహన్ రెడ్డి తమ పార్టీలోకి వచ్చారని.. దానిని మనసులో పెట్టుకుని దాడి చేసినట్లు తెలుస్తోందని సునీత అన్నారు. ఒక భూమి వ్యవహారంలో సుధాకర్ రెడ్డి, దివాకర్ రెడ్డిలు దౌర్జన్యంగా వ్యవహరిస్తుండగా.. బాధితుల పక్షాన మోహన్ రెడ్డి నిలబడ్డారన్నారు. అప్పుడే నిన్ను చంపేస్తామంటూ వైసీపీ నాయకులు అన్నట్లు బాధితుడు చెప్పాడన్నారు. ఈ దాడి వెనుక గాండ్లపర్తి కొత్తపల్లి సర్పంచ్ భర్త కృష్ణారెడ్డి ఉన్నట్లు తెలుస్తోందన్నారు. అయితే ప్రకాష్ రెడ్డి అండ లేకుండా ఇది జరిగే అవకాశం లేదని.. ఎమ్మెల్యే సునీత అన్నారు. మేము కూడా ప్రతి దాడులతోనే సమాధానం చెప్పవచ్చని కానీ.. అది మంచి పద్ధతి కాదని మౌనంగా ఉంటున్నట్లు చెప్పారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అప్పుడేఇలాంటివిపునరావృతంకాకుండా ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు.

# భూసమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

రెవెన్యూ అధికారులకు 'కాలవ' సూచన



**రాయదుర్గం మార్చి 25 మనంన్యూస్** : రాయదుర్గం నియోజకవర్గంలో వందలాది మంది రైతులు వారి భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుకుంటున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక ఆర్%డ%బి అతిధి గృహంలో రెవెన్యూ అధికారులతో సమీక్షా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తరువాత రైతుల్లో పాలనా యంత్రాంగంపై నమ్మకం పెరిగిందని 'కాలవ ' పేర్కొన్నారు. అందువల్లనే ఎన్నో ఏళ్లుగా నానుతున్న భూవివాదలు ఇప్పుడు పరిష్కారం కావాలని వారు కోరుకుంటున్నారన్నారు. ఇటీవల జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలపై సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజా దర్బార్ పేరుతో తాను నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో అందిన ఫిర్యాదులపై చర్యల నివేదికలను తనకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఇక నుంచి ప్రతి బుధవారం వివిధ మ%శీ%డలాల్లో ఉదయం ప్రజల నుండి మధ్యాహ్నం తమ పార్టీ కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరిస్తామన్నారు. ఎంతో నమ్మకంతో తమ వద్ద సమస్యలు చెప్పుకునే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడానికి ప్రతి అధికారి కృషి చేయాలన్నారు.మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారమయ్యే వాటిపై సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామం, వార్డుల్లో ఇళ్ల స్థలాలు లేని పేదలకు స్థలాల కేటాయింపు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.అలాగే ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న వారిలో అర్హులకు పట్టాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఫిర్యాదుల్లో 70 శాతం రెవెన్యూ సంబంధిత సమస్యలే ఉంటున్నాయని, వాటని పరిష్కారించాలని కోరారు.ఈ సమావేశంలో కళ్యాణదుర్గం ఆర్.డి.ఓ వసంత బాబు, తహసిల్దార్లు నాగరాజు, మునివేలు, శ్రీనివాసులు వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు. వీరితో పాటు మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, డీ.ఇ. రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బఫర్ పేరుతో ఎఫ్‌పి షాప్ డీలర్‌లకు వేధింపులు

- మార్చి నెలలో 456.74 క్వింటాళ్ల రేషన్ బియ్యం కోత - న్యాయం చేయాలని పౌరసరఫరాల గోదాము ఎదుట డీలర్ల నిరసన



**గోరంట్ల, మార్చి 25 మనంన్యూస్ :** బఫర్ పేరుతో రేషన్ డీలర్లకు వేధింపులు తప్పడం లేదని,ఇటు రెవెన్యూ అధికారులు అటు స్టాక్ పాయింట్ అధికారులు నిర్లక్ష్యం కారణంగా గత ప్రభుత్వంలో పనిచేసిన డీలర్లు పెట్టిన బఫర్ స్టాక్ ను కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతనంగా తీసుకున్న డీలర్లకుబఫర్ స్టాక్ తొలగించి నూతన స్టాక్ ఇవ్వకపోవడంతో రేషన్ డీలర్లకు కోత విధిస్తుండడంతో చేసేది లేక మంగళవారం గోరంట్ల పట్టణంలోని పౌరసరఫరాల గోదాం ఎదుట గోరంట్ల మండలంలోని రేషన్ డీలర్లు తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. అయినా స్టాకిస్ట్ లేకపోవడంతో తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి జూనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం సమర్పించారు. ఇలా ఉంటే తమకు ఒక్కో రేషన్ డీలర్ కు బఫర్ యధావిధిగా వస్తుండడం వల్ల దాదాపు20 నుండి 50 మంది రేషన్ కార్డుదారులకు రేషన్ సరుకులు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని, మేము ఎక్కడ నుండి వారికి రేషన్ బియ్యం ఇవ్వాలని ప్రశ్నించారు. ఇప్పటికే తహసిల్దార్ మరియు స్టాకి క్ అధికారులకు తమ సమస్యలు తెలిపిన స్టేట్ పాలసీ అంటూ తమ చేతుల్లో ఏమీ లేదని తప్పించుకుంటున్నారని రేషన్ బియ్యంలబ్ధిదారులకు ఎలా ఇవ్వాలని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బఫర్ లేకుండా యధావిధిగా తమకు బియ్యం తరలించాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా గోరంట్ల పౌరసరఫరాల గోదాములో రేషన్ డీలర్లకు బియ్యం బస్తాలు తూకాలు వేసి లారీలకు లోడ్ చేయకుండా వచ్చిన బస్తాలను అలాగే డీలర్లకు అన్లోడ్ చేస్తుండడంతో రేషన్ బియ్యం తక్కువ వస్తున్నాయని మేము తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## చౌడేశ్వరి దేవి పంచమ జ్యోతులకు ఉషశ్రీ చరణ్‌ని ఆహ్వానించిన సోమందేపల్లి వైసిపి నాయకులు

**సోమందపల్లి మనంన్యూస్ :** పెనుకొండ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సోమందేపల్లి లోని జరగబోయే చౌడేశ్వరి దేవి పంచమ జ్యోతులకుశ్రీసత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యేఅభ్యర్థి శ్రీమతిఉషశ్రీ చరణ్ ఆహ్వానించిన సోమందేపల్లిమండలజడ్పిటిసిఅశోక్ వార్డ్ మెంబర్ గూడూరు రమేష్, పట్టణ ఉపాధ్యక్షులు మాధన మంజునాథ్, వైసిపి నాయకులు డీలర్ బాబు, దేవాంగం శివప్రసాద్, కొత్తపల్లి సూరి పాల్గొన్నారు



# అట్టహాసంగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలు



**అనంతపురం, మార్చి 25 మనంన్యూస్** : గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలు అనంతపురం నగరంలో అట్టహాసంగా జరుగుతున్నాయి. అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామి నాయుడు ఆదేశాల మేరకు.. రాష్ట్ర చిరంజీవి యువత భవాని రవికుమార్ సూచనల మేరకు రామ్ చరణ్ ఫాన్స్ జిల్లా అధ్యక్షులు ఇమామ్ హుస్సేన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం స్థానిక కమలానగర్ లోని మహిళ నిరాశ్రయుల ఆశ్రమంలో ఇమామ్ హుస్సేన్, అక్కిరాజు సాగర్, వరుణ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. రామ్ చరణ్ ఇలాంటిజన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని వృద్ధులు ఆశీర్వదించారు.కార్యక్రమంలో సీనియర్ చిరంజీవి అభిమానులు చంద్రమౌళి, షామీర్,సురేష్,రామ్ చరణ్ అభిమానులు అంబేద్కర్ నగర్ నాగేంద్ర, భార్గవ్, శేషాద్రి, కృష్ణ కిషోర్, భాష, వంశి జగదీష్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హాలుకూరులో రబీ పంట కోత ప్రయోగాలు ప్రారంభం

**అమరాపురం, మార్చి 25, మనంన్యూస్:** అమరాపురం మండలంలోని హాలకూరు గ్రామంలో మంగళవారం రబీ సీజన్లో వ్యవసాయ బోరు బావులు కింద సాగు చేసిన వివిధ పంటలకోత ప్రయోగంను ప్రారంభించినట్లు ఏఎస్ఓ రమణ నాయక్ తెలిపారు. రబిలో రైతులు సాగుచేసిన వేరుశనగ, రాగి పంటల 25 చదరపు అడుగులలో పంట తొలగించి తూకం వేశారు. వేరుశనగ 5 కేజీ 210 గ్రాములు. రాగి 8 కేజీ 200 గ్రాములు దిగుబడి వచ్చినట్లు ఏఎస్ఓ తెలిపారు. రబిలో రైతులు సాగుచేసిన పంటలను తొలగించడానికి ముందు పంట కోత ప్రయోగాలు చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ అసిస్టెంట్ పవిత్ర, ఇన్సూరెన్స్ అధికారులు వన్నూరు స్వామి, రైతులు పాల్గొన్నారు.



## నేడు గౌడనకుంట శ్రీ కెంచమాంభదేవి మరుజాతర మహోత్సవం



**అమరాపురం, మార్చి 25,మనంన్యూస్:** నేడు బుధవారం అమరాపురం మండలం, తమ్మడేపల్లి పంచాయతీ, గౌడనకుంట గ్రామంలో వెలసిన శ్రీ కెంచమాంభదేవి మరుజాతర మహోత్సవంను నిర్వహించనున్నట్లు దేవాలయం యజమానులు, కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారి పెద్ద జాతర మహోత్సవలను ఇటీవలే ఘనంగా నిర్వహించిన విషయం తెల్సిందే. నేటితో మండల పూజ సంపూర్ణం కావడంతో మరు జాతర మహోత్సవం నిర్వహించనున్నందున దేవాలయం నకు సంబందించిన కుంచిటి వక్కలిగా సముదాయం నకు చెందిన సోమేనళ్ళి జానకల్లు గోత్రం అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలు, నెంటరు, కులబంధావులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ దేవి కృపకు పాత్రులు కావాల్సిందిగా వారు కోరారు.

### ద్విచక్ర వాహనాలు సులువుగా చోరీ చేసే

# నలుగురు అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు





**అనంతపురం మార్చి 25 మనంన్యూస్ :** నిందితుల అరెస్టు వివరాలు :1) వనరస జితేంద్ర ఏ సిద్దు, వయస్సు 40 సం., భవాని నగర్, అనంతపురం2) షేక్ తౌహీద్ ఏ సోనూ, వయస్సు 20 సం., ఇందిరా గాంధీ నగర్, అనంతపురం3) మైనర్ ( సి.డబ్ల్యు.సి ముందు హాజరు పరుచనున్నారు 4) నల్ల నాచప్పగారి గణేశ్, వయస్సు 22 సం., ముత్యాల చెరువు గ్రామం, కదిరి మండలం, శ్రీ సత్య సాయి జిల్లా.5) నూర్ మహమ్మద్, వయస్సు 23 సం., ముత్యాల చెరువు గ్రామం, కదిరి మండలం, శ్రీ సత్య సాయి జిల్లా స్వాధీనం చేసుకున్నవి :వివిధ కంపెనీలకు చెందిన 18 ద్విచక్ర వాహనాలు ( వీటి విలువ సుమారు రూ. 16 లక్షలు ఉంటుంది. ముఠాలుగా ఏర్పడి... వేర్వేరుగా చోరీలకు పాల్పడి : ప్రస్తుతం పట్టుబడిన ఐదుగురు వేర్వేరుగా 3 ముఠాలుగా ఏర్పడి అనంతపురం, కడప జిల్లాలలో ద్విచక్ర వాహనాలు ఎత్తుకెళ్లారు. వీరు జూదం, తాగుడు, తదితర వ్యసనాలకు అలవాటుపడ్డారు. ఇందుకు సరిపడా సంపాదన లేదు. తమకున్న చెడు వ్యసనాలు తీర్చుకునేందుకు సులువుగా డబ్బు సంపాదించాలని భావించారు. దొంగతనాలు చేస్తే డబ్బు బాగా సంపాదించవచ్చని జల్సాలకు బానిసలైన వీరు వేర్వేరుగా వాహనాల చోరీలకు పాల్పడుతూ వచ్చారు.మొదటి ముఠా :వనరస జితేంద్ర ఏ సిద్దు... ఇతనొక్కడే చోరీలకు పాల్పడ్డాడు. ఇతను

- రూ.16 లక్షల విలువ చేసే 18 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- ఈ ముఠాను సంయుక్తంగా పట్టుకున్న అనంతపురం సిసిఎస్, ఒన్ టౌన్,3 టౌన్ పోలీసులు
- జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు మీడియాకు వివరాలు వెల్లడించిన అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి

డ్రైవర్ వృత్తి ద్వారా జీవిస్తున్నాడు. సులువుగా డబ్బు సంపాదించాలనే దురుద్ధేశ్యంతో ద్విచక్ర వాహనాల చోరుడుగా మారాడు. ఇతనొక్కడే వెళ్లి పార్కింగ్ ప్రదేశాల్లో ద్విచక్ర వాహనాలను టార్గెట్ చేసి ఎత్తుకెళ్తాడు. ఇలా... అనంతపురం టూటౌన్, త్రీటౌన్, రూరల్ మరియు గుత్తి పోలీసు స్టేషన్ల పరిధుల్లో 08 కేసులు ఉన్నాయి.ఇదివరకే పాల్పడిన ద్విచక్ర వాహనాల దొంగతనాలపై 02 కేసులు ఉన్నాయి.

రెండవ ముఠా : షేక్ తౌహీద్ ఏ సోనూ మరియు మైనర్ కలిసి...షేక్ తౌహీద్ ఏ సోనూ కార్పెంటర్ పని చేసేవాడు. ఇతను, ఇతని స్నేహితుడు (మైనర్ ) ఇద్దరూ కలిసి ముఠాగా ఏర్పడి బైకుల దొంగతనాలకు పాల్పడ్డారు. అనంతపురం ఒన్ టౌన్ మరియు ధర్మవరం టూటౌన్ పోలీసు స్టేషన్ల పరిధిల్లో ఇద్దరిపై చెరో 06 కేసులు ఉన్నాయి. ఈ కేసులతో పాటు మైనర్ పై పాతవి రెండు బైకు చోరీ కేసులున్నాయి. మైనర్ ను సి.డబ్ల్యు.సి ముందు హాజరు పరచనున్నారు.మూడవ ముఠా :నల్ల నాచప్ప గణేశ్, నూర్ మహమ్మద్ లు కలిసి...ఈ ఇద్దరిలో గణేష్ బేల్దారిగా... నూర్ మహమ్మద్ బైకు మెకానిక్ లుగా జీవనం సాగిస్తున్నారు. ఇద్దరు ఒకే ఊరి కావడంతో మంచి స్నేహితులుగా ఉన్నారు. వీరిద్దరిపైన మొత్తం 06 కేసులు ఉన్నాయి. వీటిల్లో 05 కేసులు కడప జిల్లాలో...అనంతపురం ఒక కేసు నమోదయ్యాయి అరెస్టు : జిల్లాలో దొంగలపై నిఘా వేయాలని ఎస్పీ జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అనంతపురం సిసిఎస్, అనంతపురం వన్ టౌన్, త్రీటౌన్ సి.ఐ లు ఇస్మాయిల్, జైపాల్ రెడ్డి, రాజేంద్రనాథ్ యాదవ్, శాంతిలాల్ ... హెడ్ కానిస్టేబుళ్లు చంద్రశేఖర్, వెంగప్ప, మక్బూల్ బాష, శ్రీధర్ మూర్తి ...కానిస్టేబుళ్లు రంజిత్, బాలకృష్ణ, షామీర్, ఎర్రిస్వామి, రమేశ్, మనోహర్, ప్రభులు ప్రత్యేక బృందంగా ఏర్పడి రాబడిన సమాచారం మేరకు అనంతపురంలోని ఎస్ జె ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ఈ నిందితులను అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఈ పోలీసు బృందాలను ప్రత్యేకంగా అభినందించారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**శెట్టూరు మర్చి 25 మనంన్యూస్ :** వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి అన్నారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ముందు బసంపల్లి టీడీపీ నాయకులు ఆద్వర్యం లో చలివేంద్రం ఏర్పాటుచేయగా పలువురు టీడీపీ నాయకులతో కలిసి తహసీల్దార్ చలివేంద్రాన్నిప్రారంభించారు.ఈ సందర్భంగాటీడీపీ నాయకులు మాట్లాడుతూ వేసవిలో ఎండలు విపరీతంగా ఉండటంవల్ల వివిధ సమస్యలపై గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చే ప్రజలకు దాహార్తినితెరిచేందుకు ఈ చాలివేంద్రాన్ని ఏర్పాటుచేశామన్నారు.తొలి రోజున చల్లటి మజ్జిగను పంపిణీ చేసి ప్రజలను ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలో ఉన్న టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు

**పుట్టపర్తి మార్చి 25 మనంన్యూస్ :** జిల్లా ఎస్పీ వి. రత్న ఆదేశాలతో జిల్లాలోవాహనాలతనిఖీలుసోమవారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహనాలు తనిఖీలు నిర్వహించారు.జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు చేపట్టారు. రోడ్లపై ఆకతాయిలు మహిళల పట్లఎవరైనా యూటీజింగ్ , చేసేవారిపై ప్రత్యేక దృష్టిసారించారు .ప్రధానంగా రోడ్డుభద్రతానిబంధనలపైఅవగాహనచేశారు.హెల్మెట్/సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు సూచనలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై పోలీసులు చర్యలు చేపట్టారు.



## ఖైరేవు గ్రామంలో భూ రీసర్వేపై అవగాహన ర్యాలీ

### తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి

**శెట్టూరు మార్చి 25 మనంన్యూస్ :** రెండవ విడత భూ రీసర్వేపై ప్రజలకు తహశీల్దార్ ఈశ్వరయ్య శెట్టి రీసర్వే పై అవగాహన కల్పించటానికి మంగళ వారం ఖైరేవు గ్రామంలో ర్యాలీ చేపట్టి గ్రామసభనిర్వహించారు. ఇందులో భాగంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూ రీసర్వేకు వెళ్ళే ముందు సంబంధిత రైతులకు తప్పకుండ సమాచారం ఇవ్వాలని, హాజరు కానీ రైతులకు కనీసం 3 సార్ల వరకు అవకాశం ఇవ్వాలని, రీ-సర్వే పనులను సకాలంలో, సమర్ధ వంతంగా పూర్తి చేయాలనీ అధికారులను అదేశించారు మరియు రీ-సర్వే కు హాజరు అయ్యి అధికారులకు సహకరించాలని రైతులను కోరడం జరిగినది. కార్యక్రమం లో మండల రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులుపాల్గొన్నారు.




### ఉమ్మడి అనంతపురం జిల్లా అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి




**అనంతపురం క్రైమ్ మార్చి 25 మనంన్యూస్ :** ఏదైతే రాష్ట్రప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాన్ని భయాందోళనకు గురిచేస్తుంది..ఏదైతే హంద్రీనీవా కాలువ మరింత వెడల్పు చేయాలని జిల్లా ప్రజల కోరుకుంటే కానీ కానీ భూగర్భ జలాలకే సమాధి కట్టే విధంగా చేస్తుంది..అలాగే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కృష్ణ వాటర్ ట్రిపునల్స్ వివాదం వీటన్నిటికీ సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంచాలాపెళనంగావ్యవహరిస్తుంది..విభజనచట్టం కింద సాధించుకున్న హక్కులను కూడా ముఖ్యంగా ఈ మిగులు జలాలను ఆధారపడిన ప్రాజెక్టులు గానీ నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను గాని నష్టం కలిగే రీతిలో ఈ ప్రభుత్వం పేలవంగా వ్యవహరిస్తోంది అందుకనే ఈ వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో ఆందోళన మొదలైంది అని మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి ఉరవకొండ ఇన్చార్జ్ వై విశ్వేశ్వర రెడ్డి ఈ సమావేశంలో చెప్పడం జరిగింది.

## గుమ్మయ్య గారి పల్లి శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో ఉచితంగా గుండె, కంటి వైద్య శిబిరం..



**గోరంట్ల మార్చి 25 మనంన్యూస్ :** గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్య గారి పల్లిలో వెలసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి దేవిరాజు స్వామి మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మరియు అనంతపురం పట్టణానికి చెందిన సవేరా హాస్పిటల్ వైద్య బృందం సహకారంతో శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో ఉచిత గుండె, కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 65 మందికి గుండె కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో కంటి ఆపరేషన్ కొరకు 10 మందిని, గుండె ఆపరేషన్ కొరకు 4 గురుని, అనంతపురం సవేర ఆసుపత్రికి రెఫర్చేసారు.మారెమ్మదేవిఆలయంలో మంగళవారం పురస్కరించుకొని డాక్టర్ బి దేవిరాజు స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో డాక్టర్ బి దేవిరాజు స్వామి ఆలయ కమిటీ సభ్యులు అనంతపురం సవేరా హాస్పిటల్ డాక్టర్ల బృందం పాల్గొన్నారు



## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం

**పుట్టపర్తి మార్చి 25 మనంన్యూస్** : తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం బుధవారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కారవేదిక ఏర్పాటుచేయనున్నారని.ఈసందర్భంగాప్రజలనుంచి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించుకోగలరని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలనిఫిర్యాదుదారులుసమస్యనుత్వరితగతిన పరిష్కరించుకోవడం కోసం అర్జీతోపాటు ఫోన్ నెంబరు తప్పకుండా జతపరచాలని తెలిపారు.

# తక్షణమే నీటి సమస్యను పరిష్కరిస్తాం..

మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు



**ధర్మవరం మార్చి 25 మనంన్యూస్** : పట్టణంలోని కేతిరెడ్డి కాలనీ ఎల్ 4లోదాదాపు100 కుటుంబాలు నివసిస్తున్నాయి.అయితే గత రెండు నెలలుగా కుళాయిల్లో తాగునీరు సక్రమంగా రాక పోవడంతో ప్రజలు తాగునీటి కోసం అలమటిస్తున్నారు. ఎవరూ పట్టించుకోక పోవడంతో అగ్రహించి రోడ్డుపై బైటాయించి ఆందోళన నిర్వహించారు. కాగా ప్రజా సమస్యలపై స్పందించిన రాష్ట్ర మంత్రి నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు మంగళవారం కేతిరెడ్డి కాలనీ ఎల్-4 లో పర్యటించి ప్రజల సమస్యను అడిగి తెలుసుకున్నారు. హరీష్ బాబుతో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ కూడా ప్రజల వద్దకు వెళ్లారు. ఈ కాలనీలో బోర్ పాయింట్లు ఏర్పాటు చేస్తామని కుళాయి వాల్వు సరిచేస్తామని, తద్వారా నీటి కొరత లేకుండా చూస్తామని వారు ప్రజలకు హామీ ఇచ్చారు. దీంతో కాలనీ వాసులు హరీష్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పూలకుంట మహేష్, శ్రీరాములు, రవీందర్ రెడ్డి, బిజెపి నాయకురాలు నాగమణి, సరస్వతి, ఆదిరెడ్డి,రమేష్,నరసింహులు,దండోరాకుల్లాయప్ప, జనసేన పార్టీ నాయకులు రాజు, ప్రకాష్, చిలకల సుధాకర్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయ రుణాలు రెన్యువల్ చేసుకోండి

అనంత గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రవికుమార్



**కూడేరు మార్చి 25 మనంన్యూస్** : కూడేరు మండల కేంద్రంలోని అనంత గ్రామీణ బ్యాంక్ కూడేరు శాఖ,వ్యవసాయ రుణాలురైతులు క్రాప్ లోన్ రెన్యువల్ చేసుకోవాలని అనంత గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రవికుమార్ మంగళవారంపత్రికప్రకటనవిడుదల చేశారు. ఏప్రిల్ 1వ తేదీన అంతర గంగా, నాల్గవ తేదీ అరవకూరు,7,8 తేదీలలో ఇప్పేరు,10,11 కదరకుంట, 15,16కమ్మూరు, 17,18,19, కరుట్ల పల్లి, 21, 22,23కూడేరు, 24 నుండి 28. వరకుముద్దలాపురం,29, 30 తేదీలలో, పి నాగిరెడ్డిపల్లి,మే నెల 2,3 తేదీలలో, సింగంపల్లి, మే 5 వ ఆయా గ్రామాల రైతులు ప్రతి ఒక్కరూ ఆయా గ్రామాలకు కేటాయించిన తేదీలలో రెన్యూవల్ తప్పకుండా చేసుకోవలయునని రైతులకు సూచించారు, రైతులు రెన్యువల్ చేసుకోవడానికి వచ్చే వారు ఆధార్‌కార్డుజిరాక్స్, పాస్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్, లేటెస్ట్ వన్ బి అడంగల్, భూమిపాసు బుక్కు, వెంట తీసుకుని రావలెను అని రైతులను కోరారు.

# వారపుసంత వేలం

పంచాయితీ సెక్రటరీ నారాయణస్వామి

**చెన్నేకొత్తపల్లి మార్చి 25 మనం న్యూస్ :** మండల కేంద్రము నందు ఉన్న గ్రామ పంచాయతీ అద్దె రూములు మరియు వారపు సంత 2025-26 వ ఆర్థికసంవత్సరమునకు సంబంధించి 27-03-2025 వ తేదీన పంచాయతీ ఆఫీసులో చెన్నేకొత్తపల్లి మండల విస్తరణ అధికారి మరియు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ నారాయణస్వామి వేలం నిర్వహించనున్నట్లు,వేలం పాడేందుకు ఆసక్తి ఉన్నవారు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలువేలంపాటలోపాల్గొనవచ్చునని గ్రామ పంచాయితీ సెక్రటరీ తెలిపారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి



- పోరాటాల ద్వారా ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుంటాం..
- ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్

**అనంతపురం మార్చి25 మనం న్యూస్ ప్రతినిధి :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన అవసరం ఉందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంకు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, అనంతపురం సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి రాజ్యాంగ పరిరక్షణ కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో బిజెపి ప్రభుత్వం ప్రజల్లో మతతత్వాన్ని పెంచిపోషిస్తున్నదన్నారు. మోదీ ప్రభుత్వం పేదలు పోరాడి సాధించుకున్న చట్టాలను కాలరాస్తోన్నదన్నారు. వ్యవసాయ కార్మిక, యువజన,విద్యార్థి, మహిళల హక్కులను నిర్వీర్యం చేస్తోందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి సిపిఐ సభ్యత్వాలను వేగవంతం చేసుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పి4 విదానం అని చెప్తూ సంక్షేమ పథకాలను అందించకుండా దాటవేయ డానికి పథకం వేశారన్నారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా దాటవేస్తున్నార న్నారు. భూ సమస్యలు,ఉపాధి హామీ, ఇళ్ల స్థలాల సమస్యలపై భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత నిర్వీర్యం చేసి నీరుగారుస్తున్నారన్నారు. కేంద్ర బడ్జెట్లో 4 లక్షల60 వేల కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉంటే, కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయిం చారన్నారు. గ్రామీణ కష్టజీవుల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక ధోరణి అవలంభిస్తున్నట్లు కనపడుతోందని అన్నారు. గ్రామాల్లో వలసల నివారణకు వచ్చిన ఈ చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడుతున్నాయన్నారు రాష్ట్రంలో కూలీల వలసలు తీవ్రంగా రోజురోజుకి పెరుగుతున్నాయన్నారు. వలసల నివారణకు కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖామంత్రి పవన్ కళ్యాణ్ ఫారం పాండ్స్ ద్వారా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని చెబుతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎవ్వరు కూడా ఫారం పాండ్స్ తవ్వుకోవడానికి ఇష్టపడట్లేదన్నారు. పవన్ కళ్యాణ్ ఈ విషయం గుర్తించాలన్నారు.చట్టంలో ఏవైతే పొందుపరచారో వాటిని రైతుల పొలాల్లో పనులు జరిగే విదంగా చూడాలన్నారు. వాటన్నిటినీ పక్కనపెట్టి కేవలం ఫారం ఫండ్స్ మాత్రమే తవ్వడం వల్ల కూలీలకు పనులు దొరకడంలేదని అన్నారు . ఉపాధి హామీ చట్టాన్ని పోరాటాల ద్వారా రక్షించుకుంటామన్నారు. ఉపాధి హామీలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రాజకీయ ఆధిపత్య ధోరణి పెరుగుతున్నదన్నారు. రాయలసీమ జిల్లాల్లో లక్షలాదిమంది గ్రామీణ కష్టజీవులు వలసలు వెళ్లినా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని అన్నారు. వలసలు వెళ్లిన గ్రామీణ పేదలను తిరిగి వారి గ్రామాలకు రప్పించాలని వారు కోరారు. ఉపాధి హామీ చట్టం రక్షణకు రాష్ట్రవ్యాప్త కార్యక్రమాన్ని రూపకల్పన చేస్తున్నామని ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను కూడా ఆహ్వానిస్తామని నాయకులు తెలియజేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ... సిపిఐ పార్టీ అనుబంధ సంఘమైన వ్యవసాయ కార్మిక సంఘం పేదల సంఘమన్నారు. పేదల సమస్యలపై అహర్నిశలు కష్టపడి పని చేసి పేదవారి మన్ననలు పొందాలని వారు కోరారు. పేద ప్రజలకు ఇంటి పట్టాలు అందజేస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటి పట్టాల విషయంలో సిపిఐ పార్టీ అనుబంధ సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున దరఖాస్తుల సేకరణ ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ సచివాలయాలు మండల తహసిల్దార్ , కలెక్టరేట్ కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించి మెమొరాండాలు ఇవ్వడం జరిగిందన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇంటి పట్టాల కోసం ఉద్యమాలు చేపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఉద్యమంలో పెద్ద ఎత్తున మహిళలు, వృద్ధులు వేలాది సంఖ్యలో పాల్గొనడంతో రాష్ట్ర ప్రభుత్వం వెనకంజ వేసిందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాలు చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి సిపిఐ మద్దతు ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధివిధానాలపై గ్రామీణ స్థాయి నుంచి ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు తోపు కిష్టప్ప, అనంతపురం జిల్లా అధ్యక్షులు బి.రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శి పెద్దయ్య, నబి రసూల్ భూపేష్, కె.రాధాకృష్ణ, కదిరప్ప, బాలస్వామి, చెనరాయుడు, దేవేంద్ర, వెంకట్రామిరెడ్డి, సుందరం, సింగనమల నియోజకవర్గ పార్టీ కార్యదర్శి కత్తి సత్యనారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పియం మోడీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణకై పోరాడుదాలి




- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ పిలుపు

**హిందూపురం టౌన్ మార్చి 26 మనంన్యూస్ :** స్థానిక పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ సాయిరాం ఫంక్షన్ హాల్ నందు సిపిఐ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణకై సిపిఐ సదస్సు కార్యక్రమం సిపిఐ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ హాజరుయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 23 న అమరవీరుల దినోత్సవం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లస్ఫూర్తితో సిపిఐ పోరాటాలను ఉధృతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షించుట కొరకు లౌకిక వాదలంతా పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదని దేశంలో జరుగుతున్న నరేంద్ర మోడీ మత విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఇక రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్, జనసేవ దాల్ వాలంటీర్స్ రాష్ట్ర నాయకులు మురళి, సిపిఐ తాలూకా నాయకులు శ్రీరాములు, పవిత్ర, శివప్ప, మారుతి రెడ్డి, బాబు ఇస్మాయిల్, రవికుమార్, చలపతి,సమివుల్లా, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మరియు ఉపాధ్యక్షుడు నర్సింహామూర్తి మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాబీర, సిపిఐ మండల కార్యదర్శులు బాలస్వామి, రామకృష్ణ, సుధాకర్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు

# గుత్తిలో అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసిన కమీషనర్

**గుత్తి రూరల్ మార్చి 25 మనం న్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పేదలకు అన్నార్తి తీర్చుటకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ బడుచున్న అన్న క్యాంటీన్ యందు సౌకర్యాలను మరియు సేవలను మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా తనిఖీ చేశారు.వేసవి కాలం దృష్ట్యా మునిసిపాలిటీ యందు నలుమూల నుండి తమ కడుపు ఆకలి తీచుకొనుటకు క్యాటన్ కు వచ్చే ప్రజలు ఎండ తీవ్రతను అదుపు చేసే గొడుగు లేదా టోపీలు పెట్టుకోవాలన్నారు.క్యాంటీన్ యందు నిర్వహణలో ఉన్న రికార్డులను, ఆన్లైన్ సిస్టం ద్వారా ప్రజలకు అందిస్తున్న టోకన్లు, సేవలు, సౌకర్యాలను పర్యవేక్షించారు. సిబ్బంది వారు క్యాంటీన్ ప్రాంగణానికి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రతి రోజు అన్న క్యాంటీన్ యందు ఉదయం 250 మంది టిఫిన్, మధ్యాహ్నం 450 భోజనము మరియు రాత్రి 350 మంది కి రూ. 5 కే భోజన సదవకాశంగా కల్పిసున్న సౌకర్యాలను ప్రతి రోజు పర్యవేక్షణ చేస్తున్నామని కమీషనర్ బి.జబ్బార్ మియా తెలిపారు.అంతే కాకుండా క్యాంటీన్ కు వచ్చే ప్రజలకు సూచనలుగా తలనొప్పి,తల తిరగటం,తీవ్రమైన జ్వరం కలిగియుండటం,మత్తు నిద్ర కలవరింతలు, ఫిట్స్, లేదా పూర్తి అపస్మారక స్థితి ఉంటుందని, ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తెలుపు రంగు గల కాటన్ వస్త్రాలను ధరించాలని అన్నారు. తలకు టోపి పెట్టుకోవాలని, ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోస్ కలిపిన నీటిని తాగాలని సూచిస్తూ ఎండ తీవ్రతగా ఎక్కుగా ఉన్న సమయంలో నీడ పాటున ఉండాలని ఈ ప్రకటన ద్వారా మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రెటరీ మహబూబ్ బాషా,ఏ.ఈ హరికిరన్, శానిటేషన్ సెక్రెటరీలు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# నేడు ధర్మవరం నియోజకవర్గ టిడిపి విస్తృతస్థాయి సదస్సు

## కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలి.. పరిటాల శ్రీరామ్



**ధర్మవరం మార్చి 25 మనంన్యూస్:** తెదేపా జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్య మంత్రినారాచంద్రబాబు నాయుడు సూచనల మేరకు, బుధవారం ధర్మవరం నియోజకవర్గ తెదేపా కార్యకర్తల విస్తృత స్థాయి సదస్సు పట్టణ శివార్లలోని యర్రగుంట సర్కిల్ వద్ద గల పార్టీ కార్యాలయంలో జరుగునని నియోజకవర్గం టి.డి.పి.ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్తెలిపారు.కార్యక్రమంలో ప్రధానంగా కార్యకర్తలు నాయకుల సమస్యలను చర్చించడంతో పాటు, గ్రామ,వార్డు,మండల, పట్టణ స్థాయిల్లో సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఇందుపై నియోజకవర్గ స్థాయిలో తీర్మానం చేసి రాష్ట్ర పార్టీకి నివేదించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా నియోజ కవర్గ ప్రజల సమస్యలపై వినతులు స్వీకరించడం జరుగుతుందన్నారు. బుధ వారంఉదయం10గంటలకుజరుగబోవుతెలుగుదేశం విస్తృత స్థాయి సదస్సుకు ధర్మవరం నియోజక వర్గంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీరామ్ కోరారు.

# నేటి నుంచి రాప్తాడులో మజ్జిగ పంపిణీ



**రాప్తాడు,మార్చి 25, మనంన్యూస్:** రాప్తాడు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా బుధవారం నుంచి మధ్యాహ్నం సమయంలో స్థానికులకు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు శివయ్య తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు శివయ్య,నాగభూషణం మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత అధికంగా ఉందన్నారు. కార్యాలయాలకు అధిక సంఖ్యలో స్థానికులు వస్తున్నారన్నారు. స్థానికుల అవసరాలను గుర్తించి దప్పిక తీర్చడానికి ఎమ్మెల్యే పరిటాల సునీత, రాప్తాడు మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి ఆదేశాలతో చలివేంద్రం ఏర్పాటు చేసి, మజ్జిగ పంపిణీ చేస్తున్నామన్నారు.బుధవారం ఉదయం చలివేంద్రం ప్రారంభిస్తున్నామన్నారు. కార్యక్రమానికి స్థానికులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కనపడని చలివేంద్ర కేంద్రాలు

**నంబుల పూలకుంట మార్చి 25 మనం న్యూస్ :**
ఎండలు మండిపోతున్నాయి ప్రజలు బయటికి రావాలంటే జంకుతున్నారు . మండల కేంద్రం వివిధ వివిధ కార్యక్రమాలు పనులు నిమిత్తం మండల పరిధి నుంచిప్రజలు వచ్చే ప్రజల కోసం మంచినీటి దాహం తీర్చే చలివేంద్ర కేంద్రాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో, బస్సు స్టాప్ ప్రాంతాలలో మండల నాయకులు అధికారులు దాతల సహాయం తో మంచినీటి చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు విషయంలో మండలంలో ఎక్కడ కనపడలేదు. ఇప్పటికైనా సేవా గుణం మనసుతో స్పందించి ఎండలు మండిపోతున్న ఇలాంటి సమయంలో దాతలు సహాయంతో లేక అధికారులైన ప్రజలకి చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు

# దేవర కార్యక్రమంలో పాల్గొన్న గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి రూరల్ మార్చి 25మనంన్యూస్ :** గుత్తి మండలం మామునూరు గ్రామం చెందిన టిడిపి నాయకులు నారాయణ స్వామి ఆహ్వానం మేరకు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం కుమారుడు యువ నేత గుత్తి పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొన్నారు, మండల పరిధిలోని బాచుపల్లి గ్రామం సమీపము వద్ద గల శ్రీ బాట సుంకులమ్మ దేవాలయం వద్దకు ఆయన చేరుకోగానే మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు, అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దేవర కార్యక్రమంలో పాల్గొన్నారు,ఈకార్యక్రమం గుత్తిపట్టణ మరియు మండల కూటమి నాయకులు, మాముదూరు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రం సుందరీకరణ



**హిందూపురం మార్చి 25 మనంన్యూస్** : సూర్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిధిలోని చౌళూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రం సుందరీకరణ మరియు 100 మంది రైతులకు కూరగాయలు విత్తనాల పంపిణీ,చిన్న చేలుక ఇచ్చే కార్యక్రమం మంగళవారం జరిగింది. ఎన్నో రోజులుగా చౌళూరు గ్రామంలోని యస్సీ కాలనీలో పాతబడి పోయిన అంగన్వాడీ కేంద్రం వర్షం వస్తే కారుతుందని పవర్ సప్లై కూడా లేదనే విషయం సూర్య ఫౌండేషన్ సంస్థ దృష్టికి రావడంతో ఆ అంగన్వాడీ కేంద్రాన్ని సుందరీకరణ చేశారు. గోడలకు రంగులు, విద్యుత్,టైల్స్, టాప్ కు కూడా మరమ్మతులు చేయుంచారు.అలాగే పిల్లలు కూర్చోవడానికి బల్లలు, కుర్చీలు ఇవ్వడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాన్ని చౌళూరు మధుమతి రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి లాంఛనంగా పునః ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారి మహేష్ నాయక్ మాట్లాడుతూ కూరగాయ విత్తనాలు నాటడంలో ఎటువంటి జాగ్రత్తలు తీసులోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో చౌలూరు గ్రామ సర్పంచ్ నంజప్ప. మధుమతి రెడ్డి,సూర్య కంపెనీ సిసిసి మాణిక్ పాటిల్, గ్యాన్ ప్రకాష్ అగర్వాల్, జోనల్ ఇంచార్జి శత్రుఘన్ కష్యాప్, మాజీ సర్పంచ్ రాజు, శివరాజ్, గురునాథ్, నేత్రవతి, లలిత, రజిత,గౌతమ్, గురునాథ్, చుట్టుపక్కల 4 గ్రామాల రైతులు తది తరులు పాల్గొన్నారు.

# సర్వ ఏకాదశి సందర్భంగా శివుడికి ప్రత్యేక పూజలు...



**గుంతకల్లు మార్చి 25 మనంన్యూస్** : పట్టణంలోని కసాపురం రోడ్డులోని భవాని గుడి వెనక భాగాన కాలనీలో నాగ మునీశ్వరుడి ఆలయంలో మంగళ వారం సర్వ ఏకాదశి సందర్భంగా పాల్గొన మాసం చైత్రమాసం ప్రారంభం సందర్భంగా ఆలయంలోని నాగ మునిఈశ్వరుడికి ,విఘ్నేశ్వరుడికి, సుబ్రహ్మణ్యస్వామికి, నందీశ్వరుడికి బజరంగ్ దల్ ,విశ్వ హిందూ పరిషత్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయం వద్ద ఉన్న రావి చెట్టు వద్ద పూజలు చేసి ప్రాంగణం కళకళలాడింది.ఈ పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ భక్తులు కాలనీవాసులు అనంతరం శివనామస్మరణతో ఆలయం వద్ద మార్మోగింది.ఈ సందర్భంగా బజరంగ్ దల్ రాష్ట్ర కో కన్వీనర్ కసాపురం రవి మాట్లాడుతూ..కసాపురం రోడ్ లోని నాగ మునీశ్వరుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ఆలయం ప్రతిరోజు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వడ్డే రమేష్,పట్టణ కార్యదర్శి రాజు, బిజెపి నాయ కులు కేశవ, విశ్వ హిందూ పరిషత్ మండల కార్యదర్శి బిందు,దుర్గా వాహిని సంయోజక్ ప్రమీల ,దుర్గా వాహిని సహ సంయోజక్ అశ్విని,విశ్వహిందూ పరిషత్ సభ్యులు కడిమెల్ల మునిరాజు,వెంకట రాఘవేంద్ర ,సుందర్,ఆలయ నిర్వాహకులు బోయ వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు

# అరటి లోడు లారీని వెలికి తీయించిన తాడిమర్రి ఎస్.ఐ కృష్ణవేణికృతజ్ఞతలు తెలిపిన రైతులు



**తాడిమర్రి మార్చి 25 మనంన్యూస్ :** తాడిమర్రి మండలం దాడితోట వద్ద అర్ధరాత్రి సమయంలో మడిచేల్లో ఇరుక్కుపోయిన అరటి లోడు లారీని తాడిమర్రి ఎస్.ఐ.కృష్ణవేణి వెలికి తీయించారు.ఇందుకు రైతులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే తాడిమర్రి మండలంలో రైతులు భూమాతను నమ్మి లక్షల్లో పెట్టుబడులు పెట్టి వ్యయ ప్రయాసలకోర్చి అరటి పంటను సాగు చేశారు.అయితేపంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంట కాస్త నేలకొరిగింది. ఇదే అదనుగా భావించిన దళారులు, వ్యాపారులు టన్ను రు.15-18 వేలు పలికే ధరను కేవలం రు.ఐదారు వేలకు కొనుగోలు చేశారు.అన్నీ దాటుకొని అరటి పంటను 22టన్నులు లారీలో లోడ్ చేసి వ్యాపారికి సరుకును అప్పగించేలోపే ఆ లారీ రోడ్డుదిగి మడిచేల్లో ఇరుక్కుంటే ఆ రైతులు పడే ఆవేదన బాధాకరం.ఊరు మొత్తం నిద్రిస్తున్న సమయంలో బాధిత రైతన్నలు తాడిమర్రి ఎస్.ఐ కి ఫోన్ చేసి తమ పరిస్థితి విన్నవించి సహాయం కోసం అర్థించారు.తాను కూడా ఓ రైతు బిడ్డగా రైతు కష్టం తెలిసిన వ్యక్తిగా ఎస్.ఐ.కృష్ణవేణి స్పందించారు. రాత్రికి రాత్రే తన సిబ్బందిని పంపి అరటి లోడు లారీని సురక్షితంగా బయటకు తీయించారు.ఇందుకు దాడితోట రైతులు ఎస్.ఐ. కృష్ణవేణికి కృతజ్ఞతలు తెలిపారు.

# హార్టికల్చర్‌లో ప్రగతి సాధించిన అనంత

## - తద్వారా తలసరి ఆదాయంలో వృద్ధి - జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు




**అనంతపురం మార్చి 25 మనంన్యూస్ ప్రతినిధి:**
హార్టికల్చర్‌లో అనంతపురం జిల్లా ప్రగతిని సాధించిందని తద్వారా తలసరి ఆదాయంలో వృద్ధిని సాధించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మంగళవారం జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లాల్లో తలసరి ఆదాయంలో వచ్చిన మార్పులపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 2022-23 సంవత్సరానికి గాను సత్యసాయి జిల్లాలో తలసరి ఆదాయం 2,19,234 రూపాయలు, అనంతపురం జిల్లాలో 2,33,521 రూపాయలు వచ్చిందన్నారు. సాధారణంగా ఉమ్మడి అనంతపురం జిల్లా కరువు పీడిత ప్రాంతంగా, వెనుకబడిన జిల్లాగా పరి గణించబడుతోంది. అయితే కోనసీమలో తలసరి ఆదాయం ఎక్కువుగా ఉంటుందని భావిస్తారు. ఉద్యానవన రంగంలో సాధించిన అభివృద్ధి కారణంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలు తలసరి ఆదాయంలో వృద్ధిని సాధించడం జరిగింది.. తలసరి ఆదాయంలో ముందున్న జిల్లాలలోని ఉత్తమ విధానాలను వెనుకబడిన జిల్లాలలో కూడా అమలు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అంతేకాక, పశుసంవర్ధక రంగం అధిక ఆదాయాన్ని అందిస్తూ, ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తోందన్నారు. ఆ తర్వాత ఉద్యానవన, తయారీ రంగాలు ఉన్నాయని, ఈ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం జిల్లా కలెక్టర్లకు సూచించారు.



# జ్వరాలు ఉన్నవారు రక్త పరీక్ష చేయించండి : డాక్టర్ గాయత్రి

**అగళి,మార్చి 25 మనం న్యూస్ :**
జ్వరాలు వస్తున్న వారందరూ రక్త పరీక్ష చేయించు కోవాలని డాక్టర్ గాయత్రి పేర్కొన్నారు.మండల పరిధిలోని మధూడి గ్రామం ఆరోగ్య కేంద్రంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో మంగళవారం డాక్టర్ గాయత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశాకార్యకర్తలు గ్రామంలో జ్వరాలు ఉన్నవారికి రక్తపరీక్ష చేయించాలని తెలిపారు.ప్రతి ఒక్కరికి ఫీవర్ సర్వే నిర్వహించాలన్నారు. గ్రామం లో రోడ్లపై మురికినీరు నిల్వ ఉన్నచో పంచాయతీ సెక్రెటరీకి తెలియజేసి క్లీన్ చేయించాలని తెలియ జేయాలన్నారు.ప్రస్తుతం ఎండాకాలం కావున ఆశా



కార్యకర్తల దగ్గర తప్పక ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉం చుకోవాలని తెలియజేయడం జరిగినది. గ్రామం లో తీవ్రమైన జ్వరం వచ్చిన వారిని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు రక్త పరీక్షల కొరకు పంపగలరని తెలియజేయడం జరిగినది. అనంతరం ఎన్సిడిసిడి సర్వే గురించి తనిఖీ చేశారు.ఎన్సిడిసిడి సర్వే, ఆర్ బి ఎస్ కే ని మెరుగు పరచడానికి సూచనలిచ్చారు. అలాగే సన్ స్ట్రోక్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో సూపర్వైజర్లు నరసారెడ్డి,జయమ్మ, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్ రాజు, ఏఎన్ఎం మమత, ఆశా కార్యకర్తలు లక్ష్మి, సరోజమ్మ, పాల్గొన్నారు. మరో డాక్టర్ శివానంద సెలవులో ఉండటంతో అక్కడి నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి జ్వరముఅనివచ్చినప్రతి ఒక్కరికి ల్యాబ్ టెక్నీషియన్ భూషణ్ నాయక్ తో రక్త పరీక్షలు చేయించారు. గ్రామాలలోఏఎన్ఎంలనుండి వచ్చిన రక్తపూతలను తప్పక పరీక్షించవలెనని తెలియజేసారు.

# లైంగిక వేధింపులపై అప్రమత్తంగా ఉండాలి

– మహిళలు శక్తివంతులుగా ఎదగాలి – అదనపు జూనియర్ సివిల్ జడ్జి లలితాలక్ష్మీ హారిక కోట





**హిందూపురం టౌన్ మార్చి 25 (మనంన్యూస్):** లైంగిక వేధింపుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి లలితాలక్ష్మీ హారిక కోట సూచించారు. ముఖ్యంగా ఆడపిల్లల విషయంలో తల్లులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో లైంగిక వేధింపులు, బాల్య వివాహాల నిరోధంపై న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో న్యాయమూర్తితో పాటు మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఆడపిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా మంచి స్పర్శ, చెడు స్పర్శలపై ఆడపిల్లలకు సరైన అవగాహన కల్పించాలన్నారు. లైంగిక వేధింపులకు గురి చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు. ఇలాంటి విషయాల్లో దాపురికాలు లేకుండా పిల్లలు తెలియజేసే విధంగా చూడాలన్నారు. అదే విధంగా రాజ్యాంగం నిర్దేశించిన వయసు మేరకే తల్లిదండ్రులు అమ్మాయిలకు వివాహాలు చేయాలని సూచించారు. అలా కాకుండా 18 సం.రాల లోపు అమ్మాయిలకు వివాహాలు చేస్తే చట్టారీత్యా కఠిన చర్యలు ఉంటాయని, జైలు శిక్షలు కూడా అనుభవించాల్సి ఉంటుందని న్యాయమూర్తి పేర్కొన్నారు. కేవలం మంచి, చెడు స్పర్శలపై అవగాహన ఇంటికే పరిమితం చేయకుండా ఇరుగు పొరుగు వారికి కూడా తెలియజేయాల్సి ఉంటుందన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపారు. అమ్మాయిలు సమాజంలో ఎదురవుతున్న సమస్యలను తల్లిదండ్రుల దృష్టికి తీసుకువస్తే వాటిని నిర్లక్ష్యం చేయకుండా అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కల్పించడం తోపాటు సమాజాభివృద్ధిలో కూడా ముందుండాలని సూచించారు. మహిళా శక్తి ఎంతో అత్యున్నతమైనదని దాన్ని పెంచుకుంటూ ధైర్యంగా ముందుకెళ్లాలన్నారు. సమస్యలు వచ్చినప్పుడు మహిళలు కృంగిపోకుండా వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చేందుకు దోహదపడాలన్నారు. చట్టాలు మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించి సమాజాభివృద్ధికి కూడా దోహదపడాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు మాట్లాడుతూ లైంగిక వేధింపులు, బాల్య వివాహాలపై మహిళలకు అవగాహన కల్పించేందుకు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం అభినందనీయమని, మహిళలకు ఈ సదస్సు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. మహిళల విషయంలో ఏదైనా చెడు సంఘటన జరిగిన తర్వాత ఇబ్బందులు పడటం కంటే జరగకుండానే నిరోధించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వన్ టౌన్ ఎస్ఐ శ్రీధర్ మాట్లాడుతూ మహిళలు ఏమైనా సమస్యలు ఎదుర్కొంటుంటే 100 నెంబర్ దృష్టికి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా లైంగిక వేధింపులు, బాల్య వివాహాలపై గతంలో కంటే ప్రస్తుతం శిక్షలు ఎంతో కఠిన తరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆడిటింగ్ అధికారి శోభన్ రెడ్డి, న్యాయవాదులు రవిచంద్ర, మురళి, ఉదయ్ సింహారెడ్డి, ఈశ్వరప్ప, అనిల్ కుమార్, లోక్ అదాలత్ సిబ్బంది శారద, టిఎల్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు విజయలక్ష్మి, నళినాక్షి, సిఓలు నాగేశ్వరి, పరంజ్యోతి, వరలక్ష్మి, గంగ రత్న, తౌసిఫ్అలీ ఖాన్, ఇబ్రహీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మైనర్ విద్యార్థినిపై నారాయణ కాన్వెంట్ ప్రిన్సిపల్ అసభ్య ప్రవర్తన....

– నారాయణ కాన్వెంట్ ప్రిన్సిపల్ లక్ష్మీపతి పై పోక్సో కేసు నమోదు – బిడ్డను చూడటానికి వచ్చిన తల్లి ఎదుట ప్రిన్సిపల్ చేసిన చేష్టలు చెప్పుకొని బోరున విలపించిన విద్యార్థిని

– ఇద్దరు డిఎస్పీలు సిఐలు విచారణ వేగవంతం – నారాయణ కాన్వెంట్ను సీజ్ చేసి... కాన్వెంట్ ప్రిన్సిపల్ లక్ష్మీపతి పై కఠిన చర్యలు తీసుకోవాలి – ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం డిఎస్పికి వినతి





**గోరంట్ల మార్చి 25 మనంన్యూస్ :** మాతృదేవోభవ...! పితృదేవోభవ...!ఆచార్యదేవోభవ....! అన్నారు పెద్దలు. తల్లి దండ్రులు మనకు జన్మనిస్తే, ఆ జన్మకు ఒక సార్ధకత చేకూర్చేది ఒక గురువు మాత్రమే....ఒక విధంగా చెప్పాలంటే, తల్లిదండ్రులకు తమ పిల్లల మీద మమకారం వుండడం అత్యంత సహజం. కానీ, ఎటువంటి రక్త సంబంధం లేకుండా, కేవలం సేవాతత్పరతతో సదా విరజిల్లే "గురువే" తల్లిదండ్రుల కంటే గొప్పవారు అని మనం అంగీకరించక తప్పదు. మన సమాజంలో గురువు అంటే, అజ్ఞానంధకారము నుండి మనల్ని జ్ఞాన మార్గమున నడిపించువాడు అనే అర్థం వున్నది. గురువే మనకు ప్రత్యక్ష దైవం అని కూడా భావించవచ్చు....ఇలాంటి ఉత్తమ స్థానంలో ఉన్న గురువే కంచె చేను మేసినట్లు చందంగా విద్యాబుద్ధులు నేర్పి అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన నారాయణ కాన్వెంట్ మున్సిపల్ లక్ష్మీపతి తన కాన్వెంట్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినిపై కన్నేసి.. కళ్ళు మీదికెక్కి కామందంతో కర్కసంగా ప్రవర్తించాడు. పూర్తి వివరాలు వెళితే..... గోరంట్ల పట్టణంలోని నీకు ప్రిన్సిపాల్ లక్ష్మీపతి తన వద్దే పదవ తరగతి చదువు తున్న గిరిజన విద్యార్థిని(16) సుమారుగా 15 రోజుల నుండి అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధిస్తుండడంతో విద్యార్థినితో పాటు విద్యార్థిని తల్లిదండ్రులు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి. రత్నను సోమవారం కలసి తమ బిడ్డపై జరుగుతున్న నిర్వాకంపై విన్నవించారు. విషయాన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పీ వి రత్న గోరంట్ల పోలీసులకు కేసు నమోదుకు ఆదేశించారు . దీంతో గోరంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బోయ శేఖర్ నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీపతి పై పోక్సో చట్టం మేరకు కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన బాధితురాలు తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలను మేరకు.... మండల పరిధిలోని గిరిజన తండాకు చెందిన ఓ రైతు దంపతులకు కుమార్తె కుమారుడు ఉన్నారు. వీరిలో కుమార్తె ఏడవ తరగతి నుండి గోరంట్ల పట్టణంలోని గోరంట్ల -హిందూపురం ప్రధాన రహదారిలో ఉన్న నారాయణ కాన్వెంట్లో విద్యనభ్యసిస్తూ ప్రతిరోజు తండా నుంచి వస్తూ పోతుండేది. ఈ సంవత్సరం 10వ తరగతి రాగానే బాగా చదువుకోవాలని ఉద్దేశంతో నారాయణ పాఠశాలలోని పై అంతస్తులో నిర్వహిస్తున్న హాస్టల్లో( వసతి గృహం ) లోనే చేర్పించారు. ప్రస్తుతం ఆ విద్యార్థిని 10వ తరగతి పరీక్షలు రాస్తున్నది. హాస్టల్లో ఉన్న కుమార్తెను తల్లి చూడటానికి గత 23వ తేదీ పాఠశాల హాస్టల్ వద్దకు వచ్చింది. తల్లి కనబడగానే విద్యార్థిని కన్నీటి పర్యంతమై ప్రిన్సిపల్ చేసిన వెకిలి చేష్టల నిర్వాకంపై విద్యార్థిని తన తల్లి ఎదుట మొరపెట్టుకుని, నేను హాస్టల్లో ఉండలేను, నన్ను ఇంటికి వస్తానని బోరున విలపించింది. తల్లికి ఏమి అర్థం కాక... ఏమి జరిగిందని తల్లి అడగడంతో ... సుమారు 15 రోజుల నుండి మీ అమ్మానాన్న ఫోన్ చేస్తున్నారని, కిందికి పిలిపించుకొని, ఫోన్ నా గదిలో ఉందని, విద్యార్థిని తన గదికి తీసుకెళ్లి తలుపులు వేసి తాకరాని చోట్లెంత తాకుతూ... వెనకవైపు నుండి గట్టిగా కౌగలించుకుని చేయరాని పనులన్నీ చేస్తున్నాడని, బోరున విలపించింది. ఈ విషయం తెలిసిన వెంటనే విద్యార్థిని తల్లి వెంటనే తన కుమార్తెను హాస్టల్ నుండి ఇంటికి తీసుకువెళ్లి విషయమంతా భర్తకు వివరించింది. తదనంతరం సోమవారం తల్లిదండ్రులు జిల్లా కేంద్రంలోని పుట్టపర్తికి చేరుకుని జిల్లా ఎస్పీ రత్నపరిచి జరిగిన ఘటనపై ఫిర్యాదు చేశారు. నమ్మి హాస్టల్లో ఉంచితే ప్రిన్సిపల్ ఇలా చేశాడంటూ ఎస్పీ వద్ద వారు వాపోయారు. దీంతో ఎస్పీ ఆదేశాల మేరకు గోరంట్ల సి ఐ బోయ శేఖర్ పోక్సో కేసు నమోదు చేశారు. ఫోక్సో కేసు నమోదైన నేపథ్యంలో పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వర్లు, ట్రేని డిఎస్పి ఉదయపావని, స్థానిక సీఐ బోయ శేఖర్ మంగళవారం మధ్యాహ్నం నారాయణ కాన్వెంట్ కు చేరుకుని బాలిక స్నేహితురాలతో విచారించారు. అదేవిధంగా అక్కడి పరిస్థితులను కూడా వాకాబు చేశారు. ఇదే సందర్భంలో బాధ్యత బాలికను పోలీస్ స్టేషన్ పిలిపించుకొని ప్రత్యేక గదిలో ట్రైనింగ్ డిఎస్పి ఉదయపావని విచారణ చేశారు. ఇదిలా ఉండగా జిల్లా ఎస్పీ ఆదేశాలతో కేసు నమోదు చేసిన సీఐ దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా సోమవారం రాత్రి నిపుణులతో పాఠశాలలోని సీసీ కెమెరా ఫుటేజ్ లను సేకరించినట్లు తెలుస్తుంది. అదేవిధంగా ప్రిన్సిపల్ లక్ష్మీపతిలోకి తీసుకొని పెనుగొండ డిఎస్పీ కార్యాలయంలో విచారిస్తున్నట్లు సమాచారం... విద్యార్థిని తండ్రి ఫిర్యాదు మేరకు చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ వేగవంతం చేపట్టామని డీఎస్పీ వెంకటేశ్వర్లు మీడియాకు తెలిపారు.

నారాయణ కాన్వెంట్ ప్రిన్సిపల్ లక్ష్మీపతిపై కఠిన చర్యలు తీసుకోవాలి

– నారాయణ కాన్వెంట్ ను సీజ్ చేయాలి – ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం డీఎస్పీకి వినతి

గిరిజన మైనర్ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించి ఇబ్బందులకు గురిచేసిన గోరంట్ల నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీపతి పై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు మంగళవారం పోలీస్ స్టేషన్ కు చేరుకొని పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వర్ల ను డిమాండ్ చేశారు. ఇలాంటిసంఘటన మరో విద్యార్థినికి జరగకుండా నారాయణ కాన్వెంట్ ను వెంటనే సీజ్ చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు మాజీ సర్పంచ్ రవి నాయక్, రంగా నాయక్, పతి నాయక్, బాలు నాయక్, జగదీష్ నాయక్ తదితరులు కోరారు

# ఆస్తికోసం కన్న తండ్రిని కడతేర్చిన కసాయి కొడుకు





**రాయదుర్గం మార్చి 25 మనం న్యూస్ :** ఆస్తికోసం కన్న తండ్రిని కసాయి కొడుకు గొడ్డలితో నరికి చంపాడు. ప్రస్తుత కాలంలో కొందరు డబ్బు, అస్తికోసం ఎటువంటి దారుణాల కైనా పాల్పడడానికి వెనకాడబోరనేందుకు రాయదుర్గం మండలం టి. వీరాపురంలో జరిగిన ఘటనే నిదర్శణంగా చెప్పుకోవచ్చు. ఇక వివరాల్లోకి వెళితే మండలంలోని టి వీరాపురం గ్రామంలో ఆస్తి తగాదా విషయమై తండ్రిని గొడ్డలితో నరికి చంపిన కుమారుడు. తన పేరున ఉన్న 2 ఎకరాల భూమిని తనకు రాసి ఇవ్వాలంటూ తండ్రి సుంకప్పతో తరచూ గొడవ పడుతున్న కుమారుడు వన్నూరు స్వామి. మంగళవారం ఎవరు లేని సమయంలో ఇంటి వద్ద మంచంపై నిద్రపోతున్న తన తండ్రిని గొడ్డలితో దారుణంగా నరికి చంపాడని విషయం తెలుసుకున్న రాయదుర్గం అర్బన్ సీఐ ఘటనా స్థలానికిచేరుకుని ఆరా తీసి నిందితుడు వన్నూరు స్వామిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు రాయదుర్గం పోలీసులు తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.